డా|| వై. ఎస్. ఆర్.

# రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి - 02 సంచిక - 07 జనవరి - 2022 పేజీలు - 44 వెల రూ. 25/-

## నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో...













# వ్యవసాయ ప్రగతిలో ప్రథమం



# వరి మాగాణులలో అపరాల సాగు
# మన రాష్ట్ర రైతుల ప్రత్యేకత



## అపరాలు భూమికి, మనిషికి అందిస్తాయి పోషకాలు


శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి
గౌ. ముఖ్యమంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్.

శ్రీ కురసాల కన్నబాబు
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్


### మినుము రకాలు

విత్తన మోతాదు
16 - 18 కిలోలు
(ఎకరాకు)

నవంబరు 15 నుండి డిశెంబరు 1 వరకు: యల్.బి.జి.-645, యల్.బి.జి.-648, యల్.బి.జి.-685, యల్.బి.జి.-402,యల్.బి.జి.-709, యల్.బి.జి.-611, యల్.బి.జి.-22, యల్.బి.జి.-752

డిశెంబరు 15 నుండి డిశెంబరు చివరి వరకు: యల్.బి.జి.-645, యల్.బి.జి.-685, యల్.బి.జి.-709, యల్.బి.జి.-22,యల్.బి.జి.-752

జనవరిలో: యల్.బి.జి.-752, యల్.బి.జి.-20, యల్.బి.జి.-623, టి.-9




### పెసర రకాలు

విత్తన మోతాదు
10 - 12 కిలోలు
(ఎకరాకు)

నవంబరు 15 నుండి డిశెంబరు 1 వరకు: యల్.జి.జి.-460, యల్.జి.జి.-410, యల్.జి.జి.-450, యల్.జి.జి.-407, టి.యం.-96-2




సిఫార్సుకు మించి విత్తనం వాడితే మొక్కల సాంద్రత ఎక్కువై తెగుళ్ళ సమస్యలు వస్తాయి. పంట చివరి దశలో బెట్టకు గురవుతుంది

### బంగారు తీగ సమస్య - పరిష్కారాలు:

- బంగారుతీగ విత్తనం ఏర్పడక ముందే మినుము మొక్కతోపాటు పీకి కాల్చి వేయాలి.
- బంగారుతీగ ఆశించిన ప్రదేశాలలో మాత్రమే ఇమాజితాఫిర్ 200 మి.లీ. 200 లీటర్ల నీటిలో లేదా పారాక్వాట్ 24% ద్రావం 50 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.



### ప్రధాన తెగుళ్లు - యాజమాన్యం

| | | | |
|---|---|---|---|
| 35-40 రోజుల దశలో | కొరినోస్పోరా ఆకు మచ్చ తెగులు | కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3.0 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. | లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| 40-50 రోజుల దశలో | బూడిద తెగులు | మాంకోజెబ్ 2.5 గ్రా. + డైనోకాప్ 1.0 మి.లీ. | |
| 60-65 రోజుల దశలో | తుప్పు తెగులు | మాంకోజెబ్ 2.5 గ్రా. + డైనోకాప్ 1.0 మి.లీ. లేదా కాలిక్సిన్ 1 మి.లీ. + బైలాటాన్ 1.0 గ్రా. | |

### ప్రధాన పురుగులు - యాజమాన్యం:

#### పొగాకు లద్దె పురుగు



- ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలు పెట్టి ఉధృతిని గమనించాలి.
- తొలి దశలో మోనోక్రోటోఫాస్ ను 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు విషపు ఎరలు - 5 కిలోల తవుడు, అరకిలో బెల్లం + అరలీటరు మోనోక్రోటోఫాస్ లేదా క్లోరిపైరిఫాస్ లేదా అరకిలో కార్బరిల్ సరిపడా నీటితో కలిపిన విషపు ఎరను చిన్న చిన్న ఉండలుగా తయారుచేసుకొని పొలంలో వెద జల్లుకోవాలి.

#### మారుకా మచ్చల పురుగు



- పూత ప్రారంభ దశలోనే 5% వేపగింజల కషాయం పిచికారి చేయాలి
- మొగ్గ దశలో ఎసిఫేట్ 1 గ్రా. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా నొవాల్యురాన్ 1.0 మి.లీ. మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు స్పైనొసాడ్ 0.3 మి.లీ. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా ఫ్లూబెండిమైడ్ 0.2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

సత్వర సమాచారం కొరకు సమీకృత రైతు సమాచార కేంద్రం యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 155251 కు కాల్ చేయండి లేదా మీ దగ్గర లోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించండి.




## విషయసూచిక

జనవరి – 2022



ప్రధాన సంపాదకులు
**శ్రీ హెచ్. అరుణ్‌కుమార్,** ఐ.ఏ.ఎస్.
వ్యవసాయ కమీషనర్



సంపాదకులు
**శ్రీమతి డి. ప్రమీల**
డైరెక్టర్, ఆత్మ

కార్యనిర్వాహక సంపాదకులు
**శ్రీ. వి. హరగోపాలరాజు**

సహాయ సంపాదకులు
**శ్రీ ఎన్.సి.హెచ్. బాలు నాయక్,** డిడిఎ
**డా॥ బి.ఎస్. శ్రీనివాసాచార్యులు,** డిడిఎ ఇన్‌చార్జ్
**శ్రీ జె. వెంకటరావు,** ఎడిఎ
**శ్రీ కె. ఆంజనేయ కుమార్,** ఎఒ


*రచనలు పంపాల్సిన చిరునామా :*
వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు
E-mail : mediaproductionap@gmail.com


డా. వైఎస్ఆర్ రైతు భరోసా సంచిక డిజిటల్ ఎడిషన్
apagrisnet.gov.in అందుబాటులో ఉంది

**సంపాదకీయం**


| | | |
|---|---|---|
| 1. | సాగు బాగు | 5 |
| 2. | ఆర్బీకేలకు నూతన సాంకేతిక సొబగులు | 6 |
| 3. | వరుసగా మూడో ఏడాది రైతన్నకు 'భరోసా' | 7 |
| 4. | వరికి 'సిరి'సాటి | 8 |
| 5. | ప్రతి రైతుకు మద్దతు | 9 |
| 6. | వివిధ రబీ పంటల్లో కలుపు యాజమాన్యం | 10 |
| 7. | మినుము/పెసర పంటలో చీడపీడల నివారణ | 13 |
| 8. | మామిడిపూత, కోత దశలో సస్యరక్షణ | 15 |
| 9. | ఔషధ గుణాల మొక్కలు – ఉపయోగాలు | 17 |
| 10. | మిరపలో నల్ల తామర పురుగులు (త్రిప్స్ పార్విస్పినస్) | 19 |
| 11. | నువ్వుల సాగులో మెళకువలు | 21 |
| 12. | చిత్రమాలిక | 22 |
| 13. | నాణ్యమైన అధిక బెల్లం దిగుబడికి సూచనలు | 24 |
| 14. | సమగ్ర పోషక యాజమాన్యంతో చెరకు పంటలో అధిక దిగుబడి | 26 |
| 15. | జొన్నలో సస్యరక్షణ | 28 |
| 16. | తేనెటీగల పెంపకం – లాభాలు | 30 |
| 17. | రైతుల ఆర్థిక అంతస్థును పెంచే ఐదు అంతస్తుల పంటల నమూనా | 32 |
| 18. | రైతు విజయగాథలు | 34 |
| 19. | పురుగు మందుల పిచికారీలో పాటించాల్సిన జాగ్రత్తలు | 36 |
| 20. | సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు – సమాధానాలు | 37 |
| 21. | సందేహాలు – సమాధానాలు | 39 |
| 22. | సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు | 41 |
| 23. | సమీకృత రైతు సమాచార కేంద్రంపై రైతుల స్పందన | 42 |



డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా సచిత్ర మాసపత్రిక సంవత్సర చందా – రూ.300/–
యూనియన్ బ్యాంక్, గోరంట్ల శాఖ ఖాతా నెం. 069610100200430 కు నేరుగా గూగుల్ పే, ఫోన్ పే ద్వారా పంపవచ్చు. డి.డి.లు పంపాల్సిన చిరునామా : ది ఎడిటర్, డా. వై.ఎస్.ఆర్. రైతు భరోసా మాసపత్రిక, వ్యవసాయ కమీషనర్ కార్యాలయం చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు




సంపాదకీయం

# వ్యవసాయాభివృద్ధిలో అగ్రగామి

వ్యవసాయాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సుపరిపాలన సూచిక (గుడ్ గవర్నెన్స్ ఇండెక్స్–2021) ఈ విషయాన్ని వెల్లడించింది. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక వృద్ధి రేటు సుపరిపాలన సూచిక 2019లో 6.3 శాతం ఉండగా 2020–21లో ఏకంగా 11.3 శాతానికి పెరిగింది. ఉద్యాన పంటల రంగంలో రాష్ట్రం గణనీయమైన ప్రగతిని సాధించింది. రాష్ట్ర ఉద్యాన పంటల ఉత్పత్తి వార్షిక వృద్ధి రేటు 4.7 శాతం నుంచి 12.3 శాతానికి చేరింది. పాల ఉత్పత్తిలో వృద్ధి రేటు 1.4 శాతం నుంచి 11.7 శాతానికి చేరింది.

వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత గత 32 నెలల్లో రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా రూ. 86,313 కోట్లు. ఇందులో ఏడాదికి మూడు విడతలుగా రైతులకు అందిస్తున్న డా. వైఎస్సార్ రైతు సాయం మాత్రమే రూ. 19,813 కోట్లు ఉండటం విశేషం. రెండేళ్ల కరోనా కష్టకాలంలోనూ రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం ఏనాడు విస్మరించలేదు. వెనుకడుగు వేయలేదు. ప్రభుత్వ సంక్షేమ చర్యలకు తోడు ప్రకృతి కూడా సహకరించడం రైతులకు ఎంతో కలిసి వచ్చింది. వ్యవసాయరంగం ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను రైతు పక్షపాతినని చెబుతూ వ్యవసాయరంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఏర్పాటైన 10,778 రైతు భరోసా కేంద్రాలు విత్తు నుండి విక్రయం వరకూ రైతులకు ఎన్నో సేవలు అందిస్తూ జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇప్పుడు ఇవి సేవల రంగంలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలు నిర్ధారించే ఐ.ఎస్.ఓ. ధృవీకరణ పొందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి.

వాస్తవ సాగుదారులకు మేలుచేసే ఈ–క్రాప్ నమోదు ద్వారా, ఇందులో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట రుణాలు, బీమా నమోదు, సకాలంలో పంట రుణాలు చెల్లించిన రైతుల తరఫున పూర్తి వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తూ వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు వంటి పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి. రైతులు ఒక్క రూపాయి కట్టనక్కర్లేకుండా ప్రభుత్వమే పూర్తి ఖర్చు భరించే వైఎస్సార్ ఉచిత పంట బీమా కర్షకులకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా పెట్టుబడి రాయితీ ఇచ్చి ఆదుకుంటోంది. పంటల సాగులో కూలీల కొరతను అధిగమించేందుకు, ఆధునిక యంత్రాల కొరతను నివారించేలా వైఎస్సార్ యంత్ర సేవాపథకం తోడ్పడుతోంది.

వీటన్నింటి ఫలితంగానే రాష్ట్రంలో 2021–22 ఖరీఫ్ సీజన్‌లో 1,824 వేల హెక్టార్లలో పంటలు సాగవగా... 86.51 లక్షల టన్నుల దిగుబడులు రైతన్నలు సాధించారు. ఇక ఉద్యాన పంటల విషయానికొస్తే 2019–20లో 7,40,140 హెక్టార్లలో సాగయి 1,82,06,369 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాయి. ఇక కూరగాయ పంటలు చూస్తే 2,64,843 హెక్టార్లలో సాగవగా 75,38,475 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చాయి. 2020–21 ఖరీఫ్, రబీ కాలాలు కూడా ఇంతకు మించిన ఫలసాయాలు అందించే దిశగా వెళ్తున్నాయి.




ఓ పక్క కరోనా... మరోపక్క ప్రకృతి వైపరీత్యాలు... అయినా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా అనుకున్నదానికన్నా ఎక్కువ అభివృద్ధి సాధించింది. దేశం మొత్తం మీద వ్యవసాయంలో అత్యధిక అభివృద్ధి సాధించి అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం... ఆంధ్రప్రదేశ్.

## దేశానికి ఆదర్శం ఆర్బీకేలు...

వైఎస్సార్ ఆర్బీకేల ద్వారా ఈఏడాది ఎన్నో సేవలు గ్రామ స్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. రైతుకు కావాల్సిన ప్రతీది ఆర్బీకేల ద్వారా అందుబాటులోకి వచ్చాయి. చివరికి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోలు కూడా ఆర్బీకే స్థాయిలోనే మొదలైంది. ఆర్బీకే వ్యవస్థ దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచింది. వైఎస్సార్ ఇంటి గ్రేటెడ్ అగ్రి, ఆక్వా, పశుసంవర్ధక లేబరేటరీలు, వైఎస్సార్ యంత్ర సేవాకేంద్రాలు (సీహెచ్‌సీ), ఆక్వా హబ్‌లు, స్పోక్స్, మినీ అవుట్‌లెట్స్ ఇలా ఎన్నో ఎన్నెన్నో సౌకర్యాలతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల గతిని మార్చే ఏపీ ఆక్వాకల్చర్ అథారిటీ (అప్సడా) షిప్ సీడ్, ఫీడ్, యానిమల్ ఫీడ్, బొవైన్ బ్రీడింగ్ యాక్టులు అమలులోకి వచ్చాయి.

## సేంద్రీయ సాగువైపు చూపు...

విత్తన పాలసీని తీసుకొచ్చిన ప్రభుత్వం సేంద్రీయ పాలసీ వైపు అడుగుల వేస్తోంది. ఏపీలో ప్రకృతి సాగు దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచింది. ఆర్బీకేల ద్వారా రైతులకు సేవలందించే లక్ష్యంతో ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎఫ్ఏవో, ఐసీఏఆర్ ముందుకొచ్చాయి. ఆర్బీకేలకు గోల్డ్ స్కోచ్ అవార్డు, ఏపీ సీడ్స్‌కు గవర్నెన్స్ నౌ, మత్స్యశాఖను బెస్ట్ మెరైన్ స్టేట్ వంటి జాతీయ అవార్డులు వరించాయి.

## రికార్డు స్థాయిలో రబీ సాగు

సాగు విస్తీర్ణంలోనే కాదు దిగుబడుల్లో సైతం రబీ 2020-21 చరిత్రలో నిలిచిపోయింది. రబీ సాధారణ విస్తీర్ణం 56.18 లక్షల ఎకరాలు కాగా, 2019-20 సీజన్‌లో 58.92 లక్షల ఎకరాల్లో సాగైతే 2020-21 సీజన్‌లో ఏకంగా 62.25 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇక ఖరీఫ్ విషయానికి వస్తే గతేడాది 50.12 లక్షల ఎకరాల్లో సాగవగా, ఈ ఏడాది 51.60 లక్షల ఎకరాల్లో సాగైంది. సేంద్రీయ పాలసీవైపు అడుగులేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు సీజన్‌లలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు (జీపీఏ) పాటించిన రైతులకు రబీ 2021-22 సీజన్ నుంచి జీఏపీ సర్టిఫికేషన్‌కు శ్రీకారం చుట్టింది.

## రూ.16 వేల కోట్లతో మౌలిక వసతులు

ఆర్బీకేలకు అనుబంధంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లలో భాగంగా రూ. 16.236 కోట్ల అంచనాతో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇక వైఎస్సార్ రైతు భరోసాతో పాటు పెట్టుబడి రాయితీ, పంటల బీమా, సున్నా వడ్డీ రాయితీ, వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ పశు నష్టపరిహారం ఇలా ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించారు. కరోనా కష్టకాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పసుపు, పత్తి, మిరప, మినుము, పెసలు, మొక్కజొన్న ఇలా ప్రతి పంటకు రికార్డు స్థాయి ధర పలికింది. జవాద్ తుఫాను, వరదలు, వర్షాల కారణంగా దెబ్బతిన్న, రంగు మారిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం అండగా నిలవడంతో అన్నదాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఆర్బీకేలకు నూతన సాంకేతిక సొబగులు



సుస్థిర వ్యవసాయ-ఆహార వ్యవస్థలను ఏర్పర్చుకోవడంతో పాటు రాష్ట్రంలోని రైతుల్లో సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపట్టనున్న టెక్నికల్ కోఆపరేషన్ ప్రాజెక్టు (టీసీపీ) కోసం ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) భాగస్వామిగా వ్యవహరించనుంది. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక ఎంఓయూ కార్యక్రమంలో ఎఫ్ఏఓ కంట్రీ హెడ్ టోమియో షిచిరీ, ఐసీఏఆర్ డెప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అశోక్‌కుమార్ సింగ్. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్యలు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు కింద వైఎస్సార్ రైతుభరోసా కేంద్రాల (ఆర్బీకే)ను మరింత బలోపేతం చేయడానికి రానున్న రెండేళ్ళపాటు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని అందించనున్నారు. అంతర్జాతీయంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వచ్చే నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు, ఆర్బీకే సిబ్బంది, అధికారులు... శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వనున్నారు.

### ఆర్బీకే, ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్, ఆర్బీకే స్టూడియో సందర్శన

అంతకు ముందు... కృష్ణాజిల్లా గన్నవరంలోని ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్, ఆర్బీకే స్టూడియో, పెనమలూరు మండలం వణుకూరు ఆర్బీకే కేంద్రాన్ని ఎఫ్ఏఓ కంట్రీ హెడ్ టోమియో షిచిరీ తమ బృందంతో సందర్శించారు.. ఆర్బీకేలోని డిజిటల్ లైబ్రరీ, సీడ్ టెస్టింగ్ కిట్, కియోస్క్ తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఆర్బీకేల ద్వారా వ్యవసాయ, అనుబంధ రంగాలకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ధాన్యం సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించి ఉయ్యూరు మండలం బోళ్లపాడులో రైతులతో ముచ్చటించారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లతో మాట్లాడి ఆర్బీకేల ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకుంటున్నారు. ఆర్బీకేల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయంటూ వారంతా కితాబిచ్చారు. అనంతరం నగరంలోని ఓ హోటల్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆర్బీకే సేవలను వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ కమీషనర్లు హెచ్. అరుణ్‌కుమార్, డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్, కె. కన్నబాబు, ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆర్ అమరేంద్రకుమార్‌లు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎఫ్ఏఓ-ఐసీఏఆర్ బృందానికి వివరించారు. శాఖల వారీగా అందిస్తున్న సేవలపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను వారంతా తిలకించారు.

### ఆర్బీకేలు ప్రపంచానికి రోల్‌మోడల్

ఆర్బీకే లాంటి వ్యవస్థ ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదని ఎఫ్ఏఓ కంట్రీ హెడ్ టోమియో షిచిరీ అన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో రైతులకు సేవలందించేందుకు ఏర్పాటుచేసిన ఆర్బీకే వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ సరఫరా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్ కాల్ సెంటర్, ఆర్బీకే స్టూడియోల ఏర్పాటు వినూత్న ఆలోచన అన్నారు. వీటి ద్వారా రైతులకు మరింత చేరువయ్యేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆర్బీకేల బలోపేతానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిన ఆర్బీకే వ్యవస్థను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలుచేసేలా సిఫార్సు చేస్తామని ఐసీఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏకే సింగ్ అన్నారు ఆర్బీకేలతో పాటు ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్, ఆర్బీకే స్టూడియోలను ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. జాతీయ స్థాయిలో అమలుచేయాల్సిన కార్యక్రమాలెన్నో ఇక్కడ అమలుచేస్తున్నారని చెప్పారు. బృందం వెంట ఎఫ్ఏఓ ప్రతినిధి డాక్టర్ సి. కొండారెడ్డి, సీనియర్ ఫుడ్ సేఫ్టీ అండ్ న్యూట్రిషన్ ఆఫీసర్ దర్మపురి శ్రీధర్, జాతీయ వ్యవసాయ ధ్రువీకరణ నిపుణుడు సచికేత్ ఉడుప, ఐసీఏఆర్ డైరెక్టర్ డాక్టర్ జేపీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# వరుసగా మూడో ఏడాది రైతన్నకు 'భరోసా'




వరుసగా మూడో ఏడాది మూడో విడత వైఎస్సార్ రైతు భరోసా సొమ్మును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేశారు. తన క్యాంపు కార్యాలయం నుంచి 50.58 లక్షల రైతుల కుటుంబాలకు రూ. 1,036 కోట్లను ముఖ్యమంత్రి జగన్ జమ చేశారు. ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ లాంఛనంగా బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. తాజాగా జమ చేసిన నగదుతో ఇప్పటి వరకు రాష్ట్రంలో అన్నదాతలకు రైతు భరోసా కింద రూ. 19.813 కోట్లు ఇచ్చి నట్లయింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కరోనా కష్టాలు, ఆర్థిక ఇబ్బందులెన్ని ఉన్నా ఇచ్చిన మాట మేరకు సంక్రాంతికి ముందు ఒక్కో రైతు ఖాతాకు రైతు భరోసా కింద రూ.2000 చొప్పున సీఎం జగన్ జమ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, ఏపీ అగ్రిమిషన్ వైస్‌ఛైర్మన్ ఎం.వీ.ఎస్. నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్. పూనం మాలకొండయ్య, కమీషనర్ హెచ్. అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎక్కడా లేనివిధంగా...

సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కౌలు రైతులు, అటవీ, దేవదాయ భూములను సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇది. రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుబడి సాయం కోసం వైఎస్సార్ రైతు భరోసా, విత్తనం నుంచి విక్రయాల వరకు సేలందించేలా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, ఈ–క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులకు పంట రుణాలు, బీమా రిజిస్ట్రేషన్, సకాలంలో పంట రుణాలు చెల్లించిన రైతులకు పూర్తి వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తూ వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు, రైతులపై పైసా భారం లేకుండా వైఎస్సార్ ఉచిత పంటల బీమా. ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, కనీస మద్దతు ధరలతో పంట ఉత్పత్తుల కొనుగోలు, రైతన్నలకు పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, వ్యవసాయంలో ఆధునిక యంత్రాల కొరతను నివారించేలా వైఎస్సార్ యంత్రసేవా పథకం, రెండు లక్షల బోర్లు లక్ష్యంగా అర్హులైన ప్రతి రైతుకు ఉచితంగా బోరు, మోటార్ అందించేందుకు వైఎస్సార్ జలకళ లాంటి విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా గత రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ. 86,313 కోట్లు వ్యయం చేసింది.

## చెప్పిన దానికన్నా మిన్నగా...

చెప్పిన దానికన్నా ముందుగా, మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు సాయం అందిస్తోంది. ఏటా రూ. 12,500 చొప్పున నాలుగేళ్లలో రూ. 50,000 అన్నదాతలకు సాయంగా అందిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అంతకంటే ఎక్కువగా ఏటా రూ. 13,500 చొప్పున ఐదేళ్లలో రూ. 67,500 మేర రైతన్నలకు ప్రయోజనం చేకూరుస్తోంది. అంటే రైతన్నకు అదనంగా అందిస్తున్న మొత్తం రూ. 17,500. రైతు భరోసా కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 13,500 అందజేస్తోంది. మొదటి విడత ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలో రూ. 7,500 చొప్పున, రెండో విడతగా అక్టోబర్‌లో పంట కోతల వేళ రబీ అవసరాల కోసం రూ. 4,000, ధాన్యం ఇంటికి చేరే సంక్రాంతి వేళ జనవరిలో మూడో విడతగా రూ. 2,000 చొప్పున అందజేస్తోంది.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# వరికి 'సిరి'సాటి



కృష్ణా జిల్లాలో రబీలో సాగైన మినుము పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ కమీషనర్ అరుణ్‌కుమార్

మైదాన ప్రాంతాలతో పోల్చితే బోర్ల కింద వరి సాగు చేసేందుకు రైతన్నలకు వ్యయ ప్రయాసలు అధికం. సీజన్ ఏదైనప్పటికీ బోర్ల కింద వరినే ఆనవాయితీగా పండిస్తూ పెట్టుబడుల భారంతో నష్టపోతున్న అన్నదాతలను ఆరుతడి పంటల వైపు మళ్లించేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.

### గ్రామాల్లో విస్తృత అవగాహన...

రాష్ట్రంలో సుమారు 12 లక్షల బోర్లు ఉండగా వాటి కింద 24.63 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. 11.25 లక్షల ఎకరాల్లో సుమారు పది లక్షల మంది రైతులు దశాబ్దాలుగా వరినే నమ్ముకున్నారు. దశల వారీగా ఆరుతడి పంటలవైపు మళ్లించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ప్రస్తుత రబీ సీజన్‌లో ప్రయోగాత్మకంగా బోర్ల కింద 615 క్లస్టర్ల పరిధిలో 30,750 ఎకరాల్లో వరికి బదులు అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజల పంటల సాగును ప్రోత్సహించేందుకు రూ. 11.28 కోట్లతో కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ ఫలితాలను బట్టి రానున్న రెండేళ్ళలో కనీసం 3 లక్షల ఎకరాల్లో రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని ఆర్బీకేల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.

### రైతులకు ప్రోత్సాహకాలు

బోర్ల కింద ఆరుతడి పంటలను సాగుచేసే రైతులకు ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను అందించనుంది. హెక్టార్‌కు రూ. 15 వేల సబ్సిడీతో స్ప్రింకర్లు అందిస్తారు. వాటితో పాటు చిరుధాన్యాలకు రూ. 6 వేలు, అపరాలకు రూ. 9 వేలు, నూనె గింజలకు రూ.10 వేల విలువైన విత్తనాలు, విత్తన శుద్ధి కెమికల్స్, బయో ఫెర్టిలైజర్స్, పీపీ కెమికల్స్, లింగాకర్షక బుట్టలు ఆర్బీకేల ద్వారా అందజేస్తారు. రూ. 1.25 లక్షల రాయితీతో రూ. 3 లక్షల విలువైన దాల్ ప్రాసెసింగ్ మిషన్లను 20-25 మందితో ఏర్పాటయ్యే ఫార్మర్ ఇంట్రస్ట్ గ్రూప్స్ (ఎఫ్ఐజీ) లకు అందించనుంది. చిరుధాన్యాలు, అపరాలు పండించే గ్రూపులకు 50 యూనిట్లు చొప్పున ఇస్తారు. ఎకరం పొలంలో వరి పండించే నీటితో సుమారు 8 ఎకరాల్లో ఆరుతడి పంటలను సాగు చేయవచ్చు. పైగా పెట్టుబడి కూడా సగానికి తగ్గిపోతుంది. బోర్ల కింద, ఆయకట్టు చివరి భూముల్లో వరికి బదులు పెసర, మినుము, ఉలవలు, జొన్న, వేరుశనగ వేసుకోవచ్చు. నేల స్వభావం, నీటి లభ్యత మేరకు పంటలను ఎంపిక చేసుకుని పండిస్తే మంచి దిగుబడులొస్తాయి.

### రబీలో పంటల మార్పిడి కార్యాచరణ ఇలా..

| పంట | జిల్లా | విస్తీర్ణం (హెక్టార్లలో) | సహకారం (రూ.లక్షల్లో) |
|---|---|---|---|
| చిరుధాన్యాలు | విశాఖ | 60 | 3.60 |
| అపరాలు | శ్రీకాకుళం | 100 | 9 |
| | విజయనగరం | 400 | 36 |
| | విశాఖపట్నం | 200 | 18 |
| | తూ.గోదావరి | 1,100 | 99 |
| | ప.గోదావరి | 1,500 | 135 |
| | కృష్ణా | 700 | 63 |
| | గుంటూరు | 100 | 9 |
| | ప్రకాశం | 1,000 | 90 |
| | నెల్లూరు | 1,500 | 135 |
| | కర్నూలు | 1,000 | 90 |
| వేరుశనగ | చిత్తూరు | 3,000 | 300 |
| | వైఎస్సార్ | 1,000 | 100 |
| | అనంతపురం | 300 | 30 |
| నువ్వులు | శ్రీకాకుళం | 100 | 3 |
| | విశాఖపట్నం | 240 | 7.20 |

### ఒత్తిడి లేకుండా అవగాహన

రానున్న నాలుగు సీజన్లలో దశలవారీగా కనీసం 3 లక్షల ఎకరాల్లో పంటల మార్పిడి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. రైతులపై ఒత్తిడి లేకుండా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ పథకాలను అనుసంధానిస్తూ రాయితీలు అందిస్తున్నాం.

**–అరుణ్‌కుమార్,** కమీషనర్, వ్యవసాయశాఖ

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# ప్రతి రైతుకు మద్దతు

రాష్ట్రంలో ప్రతి రైతన్నకూ ఖచ్చితంగా ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర) దక్కేలా చూడటం, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ దిశగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, అధికారులు కృషి చేయాలని సూచించారు. పంటల కొనుగోళ్లలో ఆర్బీకేలు క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోగా రైతులకు చెల్లింపులు జరగాలని నిర్దేశించారు. రైతన్నలపై రవాణా వ్యయం, గోనె సంచుల కొనుగోలు, హమాలీ ఖర్చుల భారం పడకూడదని ఆదేశించారు.. పంటల కొనుగోళ్ళకు సంబంధించి సమస్యలపై ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ ఉండాలని, పంటల కొనుగోలు బాధ్యతను ఆర్బీకేల్లో ఐదుగురు సిబ్బందికి అప్పగించాలని సూచించారు. ధాన్యం ఇతర పంటల కొనుగోళ్ళపై ముఖ్యమంత్రి జగన్ తన క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

## చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా...

రైతులకు సేవలందించడంలో అలసత్వం వహించరాదు. సమాచార లోపం ఉండకూడదు. తరచూ రైతులతో మాట్లాడాలి. రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గతంలో ఎవరూ ముందుకొచ్చిన దాఖలాలు లేవు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతన్నకు గరిష్ఠంగా వీలైనంత మేర ప్రయోజనం కల్పిస్తున్నాం. వారికి భరోసా కల్పిస్తున్నాం. ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్ల పాత్ర ఉండకూడదు. కొనుగోలు తర్వాతే మిల్లర్ల పాత్ర ఉండాలి. ధాన్యం నాణ్యత పరిశీలనలో రైతులు మోసాలకు గురి కారాదు. విదేశాలకు నేరుగా ప్రభుత్వం నుండే ఎగుమతులు చేసేలా చర్యలు చేపట్టాలి. దీనివల్ల రైతులకు మేలు జరుగుతుంది.

## ఆర్బీకేలో ఐదుగురు సిబ్బందిదే బాధ్యత....

ధాన్యం, పంటల కొనుగోలు కోసం ప్రతి ఆర్బీకేలో కనీసం ఐదుగురు సిబ్బంది ఉండాలి. టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌తోపాటు ఇతర సిబ్బంది ముగ్గురు తప్పనిసరిగా ఉండాలి. ప్రతి ఆర్బీకేలో కేటగిరీతో సంబంధం లేకుండా ఐదుగురు సిబ్బంది ఉండాలి. రైతుల దగ్గరకు వెళ్లి మాట్లాడి కొనుగోలుకు సంబంధించి అవసరమైన బాధ్యతలన్నీ వారే నిర్వర్తించాలి. గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీలను ఈ ఐదుగురు సిబ్బందే ఏర్పాటు చేయాలి. వాటికోసం రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండకూడదు. ఆ భారం రైతులపై పడకుండా చర్యలు తీసుకోవాలి.

## నిశితంగా పరిశీలించి క్షేత్రస్థాయి పర్యటనలు....

ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోగా చెల్లింపులు జరిపి రైతులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి. దీనిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలి. అన్ని కొనుగోలు కేంద్రాలు తెరిచారా? లేదా? అనే అంశం దృష్టిలో పెట్టండి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సరిపడా సిబ్బంది ఉన్నారో లేదో పరిశీలించండి. కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న తీరును నిశితంగా గమనించండి. తర్వాత క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి మీ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలి.

## సీసీఆర్సీ కార్డ్స్‌పై మరింత అవగాహన...

కౌలు రైతులకు సీసీఆర్సీ (క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్) కార్డుల జారీపై అవగాహన కల్పించాలి. సీసీఆర్సీ కార్డు వల్ల భూ యజమానుల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదన్న విషయాన్ని చెప్పాలి.

## ప్రత్యామ్నాయ పంటలకు ప్రత్యేక బోనస్....

రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అవగాహన పెంపొందించండి. అలా పంటలు పండించే వారికి ప్రత్యేక బోనస్ ఇచ్చే అంశాన్ని అధికారులు పరిశీలించాలి. ప్రత్యామ్నాయ పంటల సాగుపై కార్యాచరణ సిద్ధం చేయండి. వాటి కొనుగోలు బాధ్యతను కూడా ప్రభుత్వమే చేపడుతుందన్న విషయాన్ని తెలియచేయాలి. రైతులకు మంచి ఆదాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలి.

## సగటున 42,237 టన్నుల కొనుగోలు....

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు రోజుకు సగటున 42,237 మెట్రిక్ టన్నులకు చేరినట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రులు కన్నబాబు, కొడాలి నాని, సీఎస్ సమీర్ శర్మ, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి వై. మధుసూదనరెడ్డి, సివిల్ సప్లయిస్ కమీషనర్ ఎం. గిరిజాశంకర్, వ్యవసాయశాఖ కమీషనర్ హెచ్. అరుణ్‌కుమార్, అగ్రికల్చర్, మార్కెటింగ్ శాఖ కమీషనర్ పీఎస్ ప్రద్యుమ్న, సివిల్ సప్లయీస్ డైరెక్టర్ ఎస్. ఢిల్లీరావు, సివిల్ సప్లయిస్ ఎండీ జి. వీరపాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# వివిధ రబీ పంటల్లో కలుపు యాజమాన్యం



పంట సాగులోనైనా కలుపు యాజమాన్యముకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కలుపు మొక్కల వలన వివిధ పంటల్లో జరిగే నష్టము దాదాపు 90% వరకు ఉంటుంది. పలు పంటల్లో సాగులో కలుపు యాజమాన్యముకు రెండు పద్ధతులు పాటించాలి.

1. కలుపు రాకుండా నివారించడం 2. పైరులో ఆశించిన కలుపును అవకాశము ఉన్నంత వరకు పొలంలో రాకుండా నివారించుకోవడం.

## కలుపు రాకుండా నివారించడానికి

నేల సమతలం లేని ప్రాంతాలలో కలుపు సమస్య ఎక్కువ కాబట్టి పైరు విత్తేముందు నేలను చదును చేయాలి. మొండి జాతి కలుపు మొక్కలైన తుంగ, గరిక లాంటి కలుపును నివారించడానికి వేసవి కాలంలో దుక్కులు లోతుగా దున్నుకోవాలి. రైతులు సాగుచేసే భూములను ఎంతో జాగ్రత్తగా కలుపు లేకుండా చూసుకుంటారు. అంతే శ్రద్ధతో పొలంగట్టు, పొలాలకు వెళ్ళే డొంకలు, రోడ్ల ప్రక్క ప్రదేశాలలో కలుపు లేకుండా చూసుకుంటే కలుపు విత్తనం తయారీ చాలా వరకు తగ్గిపోతుంది. పైరు వేయడానికి కొంత సమయం ఉన్నపుడు పొలంలో పచ్చిరొట్ట పైర్లు సాగుచేసి కలుపు ఉధృతిని తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. పంట మొక్కల సాంద్రత సరిపడా ఉన్నపుడు కలుపు ఉధృతిని పైరు అడ్డుకుంటుంది. పంట కోసిన తరువాత పొలంలో మిగిలిపోయే కలుపు మొక్కలను నాశనం చేయాలి. అలా చేయనపుడు వాటి ద్వారా విత్తనము ఉత్పత్తి జరిగి తరువాత సాగుచేసే పైర్లలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. డ్రిప్ పద్ధతిలో పంటకు నీరు కట్టినప్పుడు పొలంలో కలుపు తక్కువగా ఉంటుంది. కాబట్టి అవకాశాన్ని బట్టి నీరు కట్టడానికి డ్రిప్ పద్ధతి ఏర్పాటు చేయడం శ్రేయస్కరం. సాధారణ పద్ధతిలో నీటిని కట్టినప్పుడు పొలంలో నీరు నిలబడినప్పుడు కలుపు ఎక్కువగా ఆశించడానికి అవకాశముంటుంది. కావున పొలంలో నీరు నిలబడకుండా పంటకు నీరు అవసరం మేరకే పారించినప్పుడు కలుపు సమస్య తక్కువగా ఉంటుంది. పైనతెల్పిన పద్ధతుల ద్వారా కలుపు రాకుండా కొంతవరకు నివారంచవచ్చును.



చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో రబీ కాలములో అంటే అక్టోబర్ – నవంబర్ మాసాల్లో విత్తుకుని జనవరి – ఫిబ్రవరి మాసాల్లో కోతకు వస్తాయి. ఈ మూడు జిల్లాల్లో రైతులు రబీకాలంలో నీటి ఆధారంగా రాగి, వరి, వేరుశనగ, కంది, మొక్కజొన్న, శనగలు, ప్రొద్దుతిరుగుడు, పెసర, మినుము మరియు నువ్వులు పండిస్తున్నారు.

## వేరుశనగ :

వేరుశనగ విత్తిన వెంటనే (లేదా) 1–2 రోజుల లోపు ఎకరానికి ఒక లీటరు పెండిమిథాలిన్ 30% ద్రావకం (లేదా)

“సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి”

బ్యూటాక్లోర్ 50% ద్రావకం (లేదా) అలాక్లోర్ 50% ద్రావకంలో ఏదోఒక దానిని 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారీ చేయాలి.

విత్తిన 20-25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేసి మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోస్తే కలుపు నిర్మూలనతోపాటు ఊడలు భూమిలోనికి దిగి బాగా ఊరుతాయి. అంతరకృషి కుదరనపుడు, విత్తిన 20 రోజులలోపు గడ్డిజాతి కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు 250 మి.లీ. ప్రొపీక్విజలోఫాస్ 10% ద్రావకం (లేదా) 400 మి.లీ. క్విజలోఫాస్ 5% ద్రావకములో ఏదో ఒక దానిని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ కలుపు మందులు వెడల్పాటి ఆకు గల కలుపు మొక్కలను నివారించగలవు.

**సేంద్రీయ ఎరువుల వలన నేలకు వర్షపు నీటిని పీల్చుకునే గుణం పెరిగి నేలకోత తగ్గుతుంది. వర్షపు నీటి వడపోత జరిగి భూగర్భ జలాల నాణ్యత పెరుగుతుంది.**

గడ్డిజాతి కలుపుతో పాటు వెడల్పాటి కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే ఎకరాకు 300 మి.లీ. ఇమాజిత్‌ఫిర్ 10% ద్రావకం కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి కలుపును నివారించుకోవచ్చును.





## రాగి :

రాగి విత్తిన రెండు వారాలలోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తనం వేసే దాని ముందు కన్నా మరియు నాటు నాటడానికి ముందు పెండిమిథాలిన్ 30% ఎకరానికి 600 మి.లీ. (లేదా) 1 లీటర్ అల్లాక్లోర్ 200లీటర్లు నీటిలో కలిపి తడినేలపై పిచికారి చేసి కలుపును నివారించుకోవచ్చును.

నాటిన 25, 30 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కల నిర్మూలనకు ఎకరాకు 400 గ్రా॥ 2, 4-డి సోడియం సాల్ట్ 80% పొడిమందును (లేదా) 100 మి.లీ. ఇథాక్సీ సల్ఫ్యూరాన్ ఇథైల్ మందును 200 లీ॥ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

## కంది :

కందిపంటను రబీ కాలంలో కూడా సాగు చేస్తున్నారు. కంది విత్తిన వెంటనే గాని మరుసటి రోజుగాని తేమ ఉన్నప్పుడు పెండి మిథాలిన్ 30% ఎకరానికి 1.0-1.5 లీటర్ల (లేదా) అలాక్లోర్ 50% ఎకరానికి 200 లీటర్లు కలుపుకుని పిచికారి చేయాలి. విత్తిన 30, 65 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతోగాని అంతరకృషి చేయాలి. కంది పంటలో 25-30 రోజులప్పుడు గడ్డిజాతి కలుపు మొక్కలైన ఊద, చిప్పర, గరిక నివారణకు క్విజలోఫాస్ ఇథైల్ 5% మందును 400 మి.లీ. ఎకరానికి 200 లీటర్లు నీటిలో కలిపి చల్లాలి. వెడల్పాకు కలుపు మొక్కలు, గడ్డిజాతి మొక్కలు ఉన్న యెడల ఎకరానికి 300 మి.లీ. ఇమాజిత్‌ఫిర్ 5% మందును 400 మి.లీ. ఎకరానికి 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న :

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



మొక్కజొన్న రబీలో నీటిపారుదల క్రింద సాగు చేస్తున్నారు. పంట విత్తిన తరువాత రెండు, మూడు రోజులలోపు అట్రజిన్ అనే కలుపు మందును ఎకరాకు 800 గ్రా॥ 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన నేలపై తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారి చేయడం వలన వెడల్పాటి మరియు కొన్ని గడ్డిజాతి కలుపు మొక్కలు దాదాపు నెల వరకు అదుపు చేయవచ్చును. మొక్కజొన్న పప్పుజాతి పంటలతో అంతర పంటగా వేసినపుడు మాత్రం పెండి మిథాలిన్ ఎకరానికి 1.0 లీటర్ 200 లీటర్ల నీటిలో కలిపి నాటిన రెండు రోజుల్లో పిచికారీ చేయాలి. విత్తిన నెల రోజులకు వెడల్పాటి కలుపు మొక్కలు ఉన్నపుడు 2,4 - డి సోడియం సాల్ట్ ఎకరాకు 500 గ్రా॥ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## శనగ :

శనగ పంట రబీ కాలంలో సాగు చేస్తారు. ఈ పంటలో కలుపును నివారించాలంటే, పంట విత్తిన 2 గంటలలోపు పెండిమిథాలిన్ 1-1.2 లీ చొప్పున 200 లీటర్ల నీటికి కలుపుకుని పిచికారి చేస్తే కలుపును పంట తొలిదశలో సమర్ధవంతంగా నివారించవచ్చును. పైరు విత్తిన 30 రోజుల వరకు పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. గొర్రుతో అంతర కృషి చేసి, కూలీలతో కలుపు తీయించినట్లయితే కలుపు సకాలంలో నివారించబడి దిగుబడి పెరిగే అవకాశము ఉంటుంది.

## సోయా చిక్కుడు :

సోయా చిక్కుడును కూడా కడప జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రబీ కాలంలో సాగుచేస్తున్నారు. సోయాచిక్కుడు పంటలో కలుపు నివారణను, పంట విత్తే ముందు ఫ్లుక్లోరాలిన్ 45% ఎకరానికి లీటరు చొప్పున 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసి భూమిలో కలియదున్నాలి. తర్వాత విత్తుకోవాలి. (లేదా) విత్తిన 20-25 రోజులప్పుడు గొర్రుతో అంతర కృషి చేయాలి. పెండి మిథాలిన్ 30% 1.4 లీటర్ 200 లీటర్ల నీటికి కలుపుకుని విత్తిన వెంటనేగాని మరుసటి రోజున గాని పిచికారి చేయాలి. ఇమాజితాఫిర్ 10%ను 250 మి.లీ. చొప్పున 200 లీటర్ల నీటికి కలుపుకుని పిచికారి చేసుకున్నట్లయితే వెడల్పాకు మరియు గడ్డిజాతి కలుపును కొంత వరకు నిర్మూలించుకోవచ్చును.

## నువ్వులు :

నువ్వుల పంటను రబీ కాలంలో డిసెంబర్ 15 నుండి జనవరి 31 వరకు విత్తుకోవచ్చును. నువ్వుల పంటలో కలుపు నివారణకు : నువ్వులు విత్తిన వెంటనేగాని (లేదా) మరుసరి రోజుగాని పెండిమిథాలిన్ 30% (లేదా) అల్లాక్లోర్ 50% 4-5 మి.లీ. లీటరు నీటికి చొప్పున ఏదో ఒక కలుపు మందును పిచికారి చేయాలి. మొక్కలు మొలిచిన 15 రోజులకు అదనపు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20, 25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేయాలి.

## ప్రొద్దుతిరుగుడు :

ప్రొద్దుతిరుగుడు పంటను రబీ కాలంలో నవంబర్-డిసెంబర్‌లో విత్తుకోవచ్చును. అదే వరిపంట తర్వాత వేసుకునే పక్షంలో డిసెంబర్ ఆఖరి వారము నుండి జనవరి మొదటివారం వరకు విత్తుకోవచ్చును. **కలుపు నివారణ:** ప్రొద్దుతిరుగుడు గింజలు విత్తిన వెంటనే (లేదా) మరుసటి రోజున తగినంత తేమ ఉన్నపుడు పెండిమిథాలిన్ 30% ఇ.సి. లీటరు నీటికి మి.లీ. కలుపుకుని పిచికారి చేయాలి. విత్తిన 30-40 రోజుల వరకు పంటలో కలుపు లేకుండా చూసుకోవాలి. విత్తిన 20-25 రోజుల తర్వాత గొర్రుతో అంతరకృషి చేయాలి. గడ్డిజాతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే ఫినాక్సిప్రొఫిథైల్ / క్విజలోఫాస్ ఇథైల్ 1.25 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. గడ్డిజాతి కలుపు మొక్కలు 2 (లేదా) 4 ఆకుల దశలో పిచికారి చేస్తే ఈ కలుపు మొక్కలను సమర్ధవంతంగా నిర్మూలించవచ్చును.

---

యన్.వి.సరళ, యం.హేమంత్ కుమార్, యం.శాంతిప్రియ, యల్.మాధవీలత, బి.వజంత, టి.యం.హేమలత, వ్యవసాయ పరిశోధన స్థానం, పెరుమాళ్ళపల్లె

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# మినుము/పెసర పంటలో వివిధ చీడపీడల నివారణ చర్యలు

మనరాష్ట్రంలో మినుము/పెసర పంటలను తొలకరిలోను, రబీలోను మరియు వేసవిలో వరికోతల తరువాత కూడా పండిస్తారు. రాష్ట్రంలో మినుము 7.48 లక్షల ఎకరాలలో మరియు పెసర 2.64 లక్షల ఎకరాలలో సాగవుతూ, 3.29 లక్షల టన్నుల మినుము, 0.81 లక్షల టన్నుల పెసర ఉత్పత్తిని ఎకరాకు సగటున 443 కిలోల మినుము, ఎకరాకు సగటున 326 పెసర దిగుబడిని ఇస్తుంది. ఇటీవలి కాలంలో మినుము/పెసర పంట సాగు విస్తీర్ణం అంతకంతకూ పెరుగుతూవుంది. ఖరీఫ్‌లో మినుము/పెసర ఏక పంటగాను, కంది, ప్రత్తి మరియు పండ్ల తోటలలో అంతర పంటగా పండించవచ్చు.

**శాస్త్రీయ సాగు పద్ధతులతోనే నేలల ఆరోగ్యాన్ని కాపాడుకోగలం**

మినుము/పెసరలో మారుకా మచ్చల పురుగు, పల్లాకు తెగులు, బూడిద తెగుళ్ళ వలన దిగుబడులు గణనీయంగా తగ్గుతున్నాయి. మినుము/పెసరలో సుస్థిరమైన మంచి దిగుబడులు సాధించటానికి కొన్ని కీలక యాజమాన్య పద్ధతులు పాటించవలసి ఉంటుంది.

**చిత్తపురుగులు :** ఈ పురుగులు పైరు పై రెండు ఆకుల దశలో ఎక్కువగా ఆశించి గుండ్రటి చిన్న చిన్న రంధ్రాలు చేస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నపుడు నివారించకపోతే ఎక్కువ 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోయే అవకాశం ఉంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేక ఎసిఫేట్ 1.0గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6మి.లీ. లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి మందులను మార్చి పిచికారి చేయాలి.

**కాండపు ఈగ :** ఈ పురుగులు ఎక్కువగా తొలకరి పైరుపై ఆశిస్తుంది. ఈ పురుగులు భూమికి దగ్గరగా ఉన్న కాండం మొదలు లోపలికి వెళ్ళి లోపల కణజాలాన్ని తిని డొల్లలా మారుస్తాయి ఇలా చేయడం వలన మొక్క ఎండి చనిపోతుంది. నివారణకు థయోమిథాక్సమ్ 5 గ్రా. లేక ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 5 మి.లీ. 1 కెజి విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా డైమిథోయేట్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

**తామర పురుగులు :** ఈ పురుగు పైరు తొలిదశలో ఎక్కువగా ఆకులలో రసాన్ని పీల్చుటంవలన ఆకులు పైకి ముడుచుకుపోతాయి. 15-20 శాతం నష్టాన్ని కలుగచేయుటమే కాకుండా ఆకుముడత మరియు తలమాడు అనే వైరస్ తెగులును కూడా వ్యాపింపచేస్తాయి. నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా ఫిప్రోనిల్ 1.5 మి.లీ. లేదా స్పైనోసాడ్ ఎస్.సి 0.3 మి.లీలను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తెల్లదోమ :** తెల్లదోమలు తొలిదశలో లేత ఆకులుపై మరియు ఆకుల అడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమోజాయిక్ అనే వైరస్ వ్యాధిని (పల్లాకు తెగులు) కూడా వ్యాపింప చేస్తాయి. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2.0 మి.లీ లేదా
ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**పొగాకు లద్దె పురుగు :** మొదటి రెండు దశలలోని పిల్ల పురుగులు ఆకుల్లోని పచ్చని పదార్థాన్ని గోకి తినటం వలన ఆకులు తెల్లగా జల్లెడాకులుగా మారతాయి. తరువాత దశలలోని గొంగళిపురుగులు ఆకులకు రంధ్రాలు చేసి, ఆకులను పూర్తిగాను, పువ్వులను, పిందెలను కూడా తింటాయి. నివారణకు ఎకరాకు 4 లింగాకర్షణక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పురుగు తొలిదశలో మోనోక్రోటోఫాస్‌ను 1.6 మి.లీ లేక ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో "విషపు ఎర" ముద్దల్ని వెదజల్లాలి. గొంగళి పురుగులు పొలమంతా వ్యాపించి ఉన్నప్పుడు అవసరం









"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

అనుకుంటే నోవాల్యురాన్ 1.0 మి.లీ లేదా థయోడికార్బ్ 1. గ్రా లేదా రైనాక్సిఫిర్ 0.3 మి.లీ. లేదా ఫ్లుబెండమైడ్ 0.2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**మారుకా మచ్చల పురుగు :** ఈ పురుగు మొగ్గ, పూత, పిందె, దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్ధాలను తింటుంది. కాయలు తయారయ్యేటపుడు కాయలను దగ్గరకు జేర్చి గూడుగా కట్టి, కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటంవలన పంటకు ఎక్కువ నష్టం కలుగుతుంది.

నివారణకు మొగ్గ పూత దశలో అక్కడక్కడా కొన్ని పూమొగ్గలను సేకరించి వాటిని తెరిచి పిల్లపురుగులు ఉన్నాయేమో నని పరిశీలించాలి. పిల్ల పురుగులు కనిపించినట్లయితే వెంటనే క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా థయోడికార్బ్ 1.0 గ్రా లేక ఎసిఫేట్ 1.0 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పంటలో గూళ్ళు గమనించినట్లయితే నివారణకు ఎసిఫేట్ 1.0 గ్రా లేక క్వినాల్ఫాస్ 2.0 మి.లీ లేక క్లోరిపైరిపాస్ 2.5 మి.లీ. లేక నొవాల్యురాన్ 1.0 మి.లీ లో ఎదో ఒక మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మరల అవసరమైతే మందులను మార్చి మార్చి 2-3 సార్లు పూత మరియు కాయ దశల్లో పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా గమనించినపుడు సైనోశాడ్ 0.3 మి.లీ. లేక ఎమామెక్టిన్ బెంజోయెట్ 0.4గ్రా. లేక రైనాక్సిఫర్ 0.3 మి.లీ. లేక ఫ్లుబెండమైడ్ 0.2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**తెగుళ్ళు : కోరినో స్పోరా ఆకుమచ్చ తెగులు:** ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడి అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా ఏర్పడి ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5గ్రా. మాంకోజెబ్ లేదా 3 గ్రా కాపర్ ఆక్సిక్లోరైడ్‌లను లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ లేదా ప్రోపికొనజోల్ 1.0 మి.లీ. 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులు మార్చి పిచికారీ చేయాలి.

**ఎండు తెగులు :** ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి, పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈతెగులు, భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తుకొనే ముందు తప్పనిసరిగా కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బండజిమ్ గాని లేదా మాంకోజెబ్ గాని పట్టించి విత్తుకోవాలి. 80 కిలోలు చీకిన పశువుల ఎరువు + 20 కేజీల వేపపిండిలలో అభివృద్ధి పరచిన 2 కిలోల ట్రైకోడెర్మా అస్పెరిల్లమ్ జీవశిలీంధ్రాన్ని ఎకరాకి విత్తే సమయంలో భూమిలో కలియదున్నుకోవాలి.





**పల్లాకు తెగులు :** ఈ తెగులు జెమిని వైరస్ వలన కలుగుతుంది. ఈ తెగులు సోకిన మొక్కలు ఆకులు, కాయల మీద పసుపు పచ్చ మచ్చలు ఏర్పడతాయి. తొలిదశలో ఈ వైరస్ తెగులు ఆశించినట్లయితే పైరు గిడసబారిపోయి, పూత పూయక, ఎండిపోతుంది. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా వ్యాపిస్తుంది. నివారణకు ఇమిడాక్లోరోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 5 మి.లీ. 1 కేజి విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలి. ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ. లేదా డైమిథోయేట్ 2.0 మి.లీ లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ ఏదో ఒక మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**బూడిద తెగులు :** ఈ తెగులు పైరు పూత దశ చేరుకునే సమయంలో ఆకుల మీద తెల్లని బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగా ఏర్పడతాయి. తర్వాత ఈ మచ్చల నుండి శిలీంధ్ర బీజాలు ఉత్పత్తి అయ్యి ఆకుల మీద తెల్లటి పొరగా ఏర్పడతాయి. రబీ కాలంలో ఈ తెగులు వ్యాప్తి మరియు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. నివారణకు లీటరు నీటికి 2.0 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 గ్రా. థయోఫినేట్ మిథైల్ లేదా 1.0 మి.లీ డైఫెన్ కొనజోల్ లేదా 1.0 గ్రా. కార్బండిజమ్ లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. నిర్ధేశించిన కాలంలో విత్తుకోవాలి. మొక్కల సాంద్రత సరిపడా వుండాలి. తెగుళ్ళను తట్టుకునే రకాలను విత్తుకోవాలి.

**కె.నీలిమ, టి.స్వామి చైతన్య, శాస్త్రవేత్త (వాతావరణ విభాగం), డా॥వి.శిల్పకళ, శాస్త్రవేత్త (సస్యరక్షణ), డా॥ ఎ.వీరయ్య, ప్రోగ్రాం కో ఆర్డినేటర్, కె.వి.కె.ఊటుకూరు, కడప**

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# మామిడిపూత, కోత దశలో సస్యరక్షణ

మామిడి సాగులో దేశం అగ్రస్థానం దక్కించుకున్నా ఎగుమతులు తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం పురుగుమందుల అవశేషాలు, తక్కువ నాణ్యత కలిగి ఉండటం. సాధారణంగా డిసెంబరు ఆఖరి వారంలో మామిడి పూత వస్తుంది. పూ మొగ్గలు బయటకు వచ్చి పూత పూర్తిగా వచ్చేందుకు జనవరి నెలాఖరుదాకా సమయం పడుతుంది. మామిడిలో పూత వయస్సు ఒక నెల. ఒక కొమ్మలో సుమారు 2 నుంచి 3 వేల పుష్పాలు ఉంటాయి. ఈ పద్ధతిలో 99 శాతం మగ పుష్పాలు ఉంటాయి. ఒక పూరెమ్మకు 5 నుంచి 6 పిందెలు కనబడతాయి. వీటిలో ఒకటి నుంచి రెండు మాత్రమే ఎదిగి కాయలుగా మారుతాయి. కావున పిందెలను కాపాడుకోవడంపై దృష్టి పెట్టాలి. కాబట్టి మామిడిలో పూత పిందె ఎక్కువ వచ్చే జనవరి, ఫిబ్రవరి మాసంలో మెరుగైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల పూత రాలటం తగ్గి, నాణ్యమైన దిగుబడులను పొందడానికి అవకాశం ఉంటుంది.

### పూత, పిందెలను కాపాడాలంటే...

మామిడిలో పూత రాలటం సహజం, మొగ్గ పుష్పాలు, ఫలదీకరణ చెందని పుష్పాలు రాలిపోతాయి. అధిక ఉష్ణోగ్రత, బూడిద తెగుళ్ళు, తేనెమంచు, నీటి ఎద్దడి, అధిక తేమ, హార్మోన్ల లోపం వలన పిందె కాయ రాలిపోతుంది. డిసెంబరు, జనవరి మాసంలో కురిసే పొగమంచు వల్ల పూత ఏ మేరకు నిలుస్తుందో తెలియని పరిస్థితి. ఈ దశలో మంచు పురుగు తెగులు సోకే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితిలో సరైన యాజమాన్య చర్యలు తప్పక చేపట్టాలి.

**సూచనలు :**

పూత ఏర్పడే సమయంలో పూమొగ్గలు రాబోయే దశలో ఫార్ములా 4 (సూక్ష్మ పోషకాల మిశ్రమం) - 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే పూత బాగా నిలబడుతుంది. పూత పిందెగా మారే దశలో బోరాక్స్ పొడి ఒక లీటరు నీటికి 2 గ్రాములు కలిపి పిచికారి చేస్తే మంచి పిందెకట్టుకు దోహదపడుతుంది.





లేత చిగురులు, పూత పై తేనె మంచు పురుగుల ప్రభావం



తామర పురుగులు వలన ఆకుముడత



పిందినల్లి

పూతంతా ఒకేసారి రావడానికి అలాగే పిందెగా మారడానికి మల్టి కే (13-0-45)ను 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. పిందెకట్టు ఏర్పడిన తోటల్లో పూత, పిందె రాలకుండా నాఫ్తలీన్ అసిటిక్ ఆమ్లం 20 పి.పి.యం (1 గ్రాము 10 మి.లీ. మిథనాల్/స్పిరిట్లో కరిగించి 50 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి) ప్లానోఫిక్స్ 2 మి.లీ. చొప్పున 10 లీటర్ల నీటితో కలిపి బఠాణి సైజు మరియు నిమ్మకాయ సైజులో పిచికారి చేయాలి. పిందె బఠాణి ఆపైసైజులో ఉంటే 20 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అవసరమవుతాయి. కిలో యూరియా, కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేస్తే పిందెలు త్వరగా పెరుగుతాయి. మల్టికే (13-0-45)ను 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే కాయ పరిమాణం బాగా పెరుగుతుంది.

**సస్యరక్షణ :** మామిలో పూ మొగ్గ దశ నుంచి గోళి కాయ దశలో అధిక నష్టం కలిగించే చీడపీడలలో తేనెమంచు పురుగు, మసి మంగు, పక్షికన్ను మచ్చ తెగులు మరియు బూడిద తెగులు ముఖ్యమైనవి. ఈ చీడపీడలను రైతులు ముందుగానే గమనించి క్రింద పేర్కొన్న సస్యరక్షణ చర్యలను పాటిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చును.

**తేనె మంచు పురుగులు :** తేనె మంచు పురుగులు పూలను, పూత కాడలను, లేత పిందెలను ఆశించి, రసం పీలుస్తాయి. దీనివల్ల పూత రాలిపోవడమే కాక పిందెలు సరిగా ఏర్పడవు. ఈ పురుగులు లేత ఆకులను ఆశించడం వల్ల ఆకుల చివర్లు, అంచులు మాడిపోతాయి. పురుగులు విసర్జించే తేనె లాంటి జిగురు పదార్థం ఆకులు, పూత, కాడలపై పడి, కిరణజన్య సంయోగక్రియ సరిగా జరగక, కాయలు చిన్నవై రాలిపోతాయి. పురుగులు స్రవించిన జిగురు వల్ల మసిమంగు తెగులు వృద్ధి చెంది ఆకులు నల్లగా మాడినట్లుగా కనిపిస్తాయి.

**తేనె మంచు పురుగు నివారణ :** పురుగు ఉధృతిని బట్టి నివారణకు 0.4 మి.లీ లీటర్ల ఇమిడాక్లోరోప్రిడ్ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా థయోమిథాక్సామ్ 0.2

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

గ్రాములు లీటరు నీటికి కలిపి చెట్టు మొదలు, కొమ్మలు పూర్తిగా తడిచేలా 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. రాతి మంగును నివారించడానికి ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 మి.లీ. కలిసి నల్లపూత (పిందె ఎదిగే) దశలో పిచికారి చేయాలి. అలాగే మసి రంగు కూడా ఎక్కువగా ఉంటె పై మందులతో పాటు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

తామర పురుగులు : ఇవి కొత్త చిగుర్లు మొగ్గలు వచ్చే దశలో రసాన్ని పీల్చివేస్తాయి. వీటి నివారణకు ఎసిఫెట్ 1.5 గ్రా. లేక ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లేదా ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి చెట్టుపై పిచికారీ చేయాలి. ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు ఆకుగూడు పురుగు ఆశిస్తుంటుంది. వీటి గూళ్లను కొక్కెం ఉన్న కర్రతో లాగి నాశనం చేయాలి. క్లోరోఫైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు లీటరు నీటికి పిచికారి చేయాల్సి ఉంటుంది.

**పిండి నల్లి :** పిండి నల్లి పిల్ల పురుగులు లేత గులాబీ రంగులో ఉండి, శరీరమంతటా తెల్లగా, మైనం లాంటి పదార్థంతో కప్పబడి ఉంటుంది. ఈ పురుగులు మొదలు దగ్గర పొదగబడిన గుడ్ల నుంచి వచ్చి, చెట్టు పైకి పాకి, లేత కొమ్మలు, కాయలు తొడిమలపై చేరి, రసం పీల్చటం వల్ల కాయలు వృద్ధి చెందవు. చెట్టూ బలహీనపడుతుంది.

**పిండి నల్లి పురుగు నివారణ :** చెట్టు మొదలుకు భూమి నుంచి అడుగు ఎత్తులో పాలిథిన్ షీట్‌ను అడుగు వెడల్పులో కట్టి, దానిపై జిగురు లేక గ్రీసు పూసి అమర్చినట్లయితే పిల్ల పురుగులు పైకి పాకకుండా అరికట్టవచ్చు. తదుపరి గుంపుగా అతికిన పురుగులను చాకుతో గీకి, నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 3.0 మి.లీ. లేక క్లోరోఫైరిఫాస్ 2.5 మి.లీ + డైక్లోరోవాస్ 1 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి కలిపి కొమ్మలు, కాయలుపై పిచికారి చేయాలి.

**మసి మంగు :** దీని వల్ల కిరణజన్య సంయోగ క్రియకు అంతరాయం కలిగి, తద్వారా కాయల పరిమాణం తగ్గడమే కాకుండా రాలిపోతాయి. అకాల వర్షాలు, అధికమైన మంచు వల్ల ఆకులపైనున్న మసి తెగులు వర్షపు నీటి ద్వారా కాయలకు సోకి, మసి మంగుగా మారుతుంది. తెగులు సోకిన కాయలపై నల్లని మచ్చలు ఏర్పడి అవి అమ్మకానికి పనికిరాకుండా పోతాయి. డిసెంబరులో చెట్టు పూమొగ్గ దశలో ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 మి.లీ లేదా ఎసిఫేట్ 1 గ్రాము, శిలీంద్ర నాశనులైన కార్బెండిజమ్+ మాంకోజెబ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. జనవరిలో పూత దశలో థయోమిథాక్సమ్ 10 లీటర్ల నీటికి 5 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి



కలిపి పిచికారి చేయాలి. ఫిబ్రవరి నెలలో తామర పురుగు, తేనెమంచు పురుగు అధికంగా ఉన్న యెడల ఫిప్రోనిల్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలి. ఫిబ్రవరి చివరి వారంలో లేక మార్చి నెలలో అకాల వర్షాల వల్ల వచ్చే తెగుళ్లకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**బూడిద తెగులు :** చల్లని రాత్రులు, వేడి పగటి వాతావరణంలో పూత, పిందెపై తెల్లని పొడి లాంటి బూజు ఏర్పడుతుంది. ఈ శిలీంధ్రం ఆశించడంతో పూలు, పిందెలు రాలుతాయి. దీని నివారణకు నీటిలో డైల్యూట్ సల్ఫర్ 3 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కొమ్మల కత్తిరింపు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం, సిఫారసుల మేరకు సకాలంలో పాటించిన అధిక నాణ్యతమైన దిగుబడి పొందవచ్చు.

**పక్షికన్ను మచ్చ తెగులు :** మామిడిని ఆశించు తెగుళ్ళలో ఎక్కువ నష్టం కలుగజేసేది ఈ మచ్చ తెగులు. ఇది ఆశించినపుడు గోధుమ రంగు మచ్చలు ఆకులు, పండ్లు, పూరెమ్మల మీద ప్రస్ఫుటంగా కనబడుతాయి. తెగులు ఉధృతంగా ఉంటే పూరెమ్మలు, పిందెలు రాలిపోయి, పూగుచ్ఛమంతా మగ్గిపోతుంది. దీని వల్ల కాపు ఉండదు. ఈ తెగులు ఆశించిన పండ్లు కుళ్ళిపోయి, చిన్న కొమ్మలు ఎండిపోతాయి. మబ్బులు, గాలిలో తేమ ఎక్కువైనపుడు ఇది బాగా వ్యాపిస్తుంది.

**నివారణ :** కాయ కోతయ్యాక జూన్–జులైలో ఎండు కొమ్మల్ని కత్తిరించి ఒక లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి నెలవ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పూత సమయంలో అయితే లీటరు నీటికి 1 గ్రాము కార్బండిజమ్ మొదటిసారి, 2.5గ్రా. మాంకోజెబ్ రెండవసారి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

---

డా॥ జి.చిట్టిబాబు, శాస్త్రవేత్త (సస్యరక్షణ), డా॥ నీలవేణి, శాస్త్రవేత్త (సస్యరక్షణ), డా॥ డి.చిన్నం నాయుడు (కార్యక్రమ సమన్వయ కర్త), కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# ఔషధ గుణాల మొక్కలు - ఉపయోగాలు

## గల్లేరుపాకు



Kalanchoe pinnata (Lam.) pers.

CRASSULACEAE

ఇతర పేర్లు: పర్ణబీజ , రణపాల, పిట్టగొచ్చ

పరిచయం: ఒక మీటరు ఎత్తు వరకు నిటారుగా, బంజరు భూములలోను రోడ్ల ప్రక్కన పెరిగే బాహువార్షిక కలుపు మొక్క.

**ఉపయోగాలు :** తెలుకుట్టిన చోట దీని ఆకుల రసంలోనూ, కొద్దిగా ఉప్పు కలిపి నెమ్మదిగా పూస్తే, నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. రక్తపిత్తమున ముక్కు నుండి రక్తం కారినప్పుడు, దీని ఆకుల రసం, ముక్కు పుటములో 10 చుక్కలు వరకు వేయాలి. వెంటనే 2 చెంచాల ఆకుల రసంలో 5 గ్రా. కండ చక్కెరలో కలిపి తాగిస్తే, రక్తం కారడం ఆగిపోతుంది. ఆకుల రసం - 10 గ్రా., కండ చక్కెర - 10 గ్రా., ఒక గ్లాసు బియ్యపు కడుగుతో రెండేసి గంటల విరామంతో, 3-4 సార్లు తాగితే మూత్రం ధారాళంగా వెడలుతుంది. మంట తొలగుతుంది.

## బుడ్డబూసర తీగ



Cardiospermum halicacabum L

SAPINDACEAE

ఇతర పేర్లు: సందంతీగ, టపాకాయతీగ, బుడ్డతీగ, శతకృతులతా, కర్ణస్ఫోట

పరిచయం: చిట్టడవులలోనూ, తక్కువ ఎత్తులోనున్న మెట్టభూములలోనూ పెరిగే ద్విబీజదళ ఏకవార్షిక ఎక్కుడు తీగ. పలు శాఖలుగా విస్తరిస్తుంది.

**ఉపయోగాలు :** మలబద్ధకముతో బాధపడేవారికి, 30 మి.లీ. ఈ మొక్క వేరు రసం, క్రమంగా వారం రోజులు, సేవిస్తే ఉపశమనం కలుగుతుంది. కీళ్లనొప్పులతో బాధపడేవారు చికిత్సలో, భాగంగా వేరు ముద్దను, నొప్పి వాపుగల కీళ్లపై పూస్తే ఉపశమనం కలుగును. దగ్గు, గురక యందు మొక్క కషాయం 40-50 మి.లీ. తేనెతో, రెండు పూటలు సేవిస్తే ఉపశమిస్తుంది. ఎలుకకాటు, సాలీడు విషమునకు విరుగుడుగా, వేరుముద్దను సమానమగు పసుపు ముద్దతో కలిపి సేవిస్తే పనిచేస్తుంది. మగవారి బుడ్డవాపునందు, మొక్క కషాయం 50 మి.లీ. సేవిస్తే ఉపశమనం కలుగును. బుడ్డబూసరతీగ పంచాంగ కషాయమును, తైలపాకవిధిని, కొబ్బరినూనెతో అనుసంధించాలి. ఆ నూనె తరచూ తలకు పూసుకుంటే చుండ్రు, అలోపేసియా నుండి ఉపశమనం కలుగుతుంది.

రక్త విరేచనాలు (డయేరియా) నందు 40 మి.లీ., మొక్క కషాయం, సేవిస్తే ఉపయోగకరం.

## అడ్డసరం



Justicia adhatoda

ACANTHACEAE

ఇతర పేర్లు: వాసా, వసాక, అడ్డచెట్టు

పరిచయం: పంట భూముల చుట్టూ, ఉద్యానవనాలలోనూ

**ఉపయోగాలు :** ఆకులను, నిప్పుమీద వేడి చేస్తే రసం వస్తుంది. ఆకులను చిన్నముక్కలుగా తురిమి, నీళ్ళలో వేసి కషాయం కాచి, 20 మి.లీ. ప్రతీ రోజు ఉదయం తాగితే 40 రోజులకు ఉబ్బసము నుండి ఉపశమనం కలుగుతుంది. శరీరంలో రక్తస్రావం ఎక్కడ జరుగుతున్నా, ఈ కషాయంతో కడగడం, లోపలకు ఇవ్వడం వలన స్రావాలు ఆగుతాయి. ఉబ్బసము, దగ్గు, క్షయ ఊపిరితిత్తులకు సంబంధించిన అన్ని వ్యాధులకు మంచి మందు. దీని పూలను నీడలో ఆరనిచ్చి తగినంత బెల్లంతో కలిపి ముద్ద చేసి రోజుకు 5 గ్రాముల ముద్ద తింటే కడుపులో మంట అల్సర్లు పూర్తిగా తగ్గుతాయి. మొలల్లో వచ్చే రక్త స్రావాన్ని పూలు తగ్గిస్తాయి. వేరు ముద్దను శరీరంపై పూసుకుంటే, ఒంటి నొప్పులు తగ్గుతాయి. వేళ్ళనూ, బెరడునూ, ఆకులను సమతూకంలో తీసుకొని ముద్ద చేసి, వాపుగల ప్రాంతములో పూస్తే (రుమాటిజమ్) కీళ్ళు, కండరాల నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

## అవిశ



Sesbania grandiflora

FABACEAE

ఇతర పేర్లు: అగసి, అవిసి, అగస్త్య

పరిచయం:తమలపాకు, చెరకుతోటలలో పెంచుతారు

**ఉపయోగాలు :** మాను బెరడు కషాయం జ్వరాన్ని పోగొడుతుంది. ఆకులు క్షీరవర్ధకాలు, మూత్రాశయంలోని రాళ్ళను కరిగిస్తాయి. పూలు రేచీకటిని తొలగిస్తాయి. సాఫీగా విరోచనం అవుతుంది. దీని ఆకులరసమున కొద్దిగా గుల్లసున్నము చేర్చి పట్టించిన గవదల వాపులు, నొప్పులు హరించిపోతాయి. ఆకులు లేదా పూల రసము పూటకు 5 గ్రాముల చొప్పున రెండు పూటలు 20 రోజులు సేవించిన పైత్యవికారము, ఉబ్బువ్యాధి, దగ్గులు, క్రిమిదోషము, కఫరోగాలు తొలగిపోతాయి.



## ఉత్తరేణి

Achyranthus aspera

AMARANTHACEAE

ఇతర పేర్లు: కుక్కురదంతి, అపామార్గ, దుచ్చెన, వజ్రదంతి

పరిచయం: ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఖాళీ ప్రదేశాలలో ఉంటాయి

**ఉపయోగాలు :** ఉత్తరేణి, కాస, ఉదరరోగాలలో ఉపయోగపడుతుంది. గింజలు వీర్యవృద్ధి నిస్తాయి. ఆకలి కలుగనీయవు. ఉత్తరేణి, మొక్కను సమూలంగా తీసుకొని, శుభ్రపరచి నలగ గొట్టి, ముద్ద చేసి ఎండ బెట్టాలి. బాగుగా ఎండిన దానిని శుభ్రమైన కుండలో పెట్టి, మూతవేసి, నిప్పులపై పెట్టి బూడిదగా మారేవరకు మండించగా వచ్చే తెల్లని బూడిదను, ప్రతీరోజు ఉదయం, రాత్రి పూట అర చెంచాడు తేనెతో కలిపి తీసుకుంటే "లావు" తగ్గుతారు. ఈ బూడిదను నువ్వుల నూనెతో కలిపి కాలిపగుళ్ళకు రాస్తే ఉపశమనం కలుగుతుంది. ఉత్తరేణి కాండంతో దంతధావనం చేస్తే పండ్ల కుదుళ్ళు గట్టి పడతాయి. ఇది తేలుకాటుకు మంచి మందు.

## దింటెన



Clitoria ternatea L.

FABACEAE

ఇతర పేర్లు: శంఖం పూల మొక్క, కుట్టెరు, తోట చిక్కుడు, నల్లఘంటన

పరిచయం: పలు రకాల నేలల్లో విస్తారంగా పెరిగే తీగ జాతి కలుపు మొక్క

**ఉపయోగాలు :** ఇది తెలుపు, నీలి రంగుల పూలను బట్టి రెండు రకాలు. ఆరోగ్యమునకు తెలుపు పూల మొక్క మంచిది. మూత్ర పిండాలలో రాళ్ళు, తొలగించుకోవడానికి దీని వేరు పట్ట 1 గ్రాము, అరకప్పు బియ్యపు కడుగుతో కలిపి రెండు పూటలా 40 రోజులు సేవించిన ఉపశమనం కలుగుతుంది.. దీని వేరు, చిక్కని కాషాయంగా కాచి, తగినంత కండ చక్కెర కలిపి, మరలా చిక్కగా మారువరకు వేడి చేసి, సీసాలో నింపుకొని కొంచెం కొంచెం సేవిస్తే కాస, శ్వాసల యందు ఉపశమనం కలుగుతుంది. పిల్లల కోరింత దగ్గు తగ్గడానికి ప్రయోజనకారి. దీని వేరు ముద్ద 10 గ్రా. గోరువెచ్చగా చేసి, బోదకాలు లేదా వ్రణములపై పూయాలి. ఆకుల ముద్దను గుడ్డలో మూత కట్టి వేడి చేస్తూ, కాపడం పెడితే క్రమముగా ఉపశమనం కలుగును. ప్లీహ వృద్ధి, కాలేయ వృద్ధి, జలోదరము వంటి రోగాలలో దింటెన విత్తులను దోరగా వేయించి, మెత్తని పొడి చేసి, ఒక గ్రాము మోతాదుగా వేడి నీటితో రెండు పూటలా పరగడుపున సేవిస్తే ఉపశమనం కలుగుతుంది.

కామెర్ల రోగం ఉన్నవారు దీని వేరు చూర్ణము మజ్జిగతో ఒక వారం సేవిస్తే ఉపశమనం కలుగును.




శ్రీమతి డి. ప్రమీల
డైరెక్టర్
ఆత్మ, ఆంధ్ర ప్రదేశ్
గుంటూరు


"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# మిరపలో నల్ల తామర పురుగులు (త్రిప్స్ పార్విస్పైనస్)

మిరప పంట రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు నాలుగున్న ర లక్షల హెక్టార్లలో సాగవుతుంది. రసాయనిక వ్యవసాయంలో ఒక పంటగా సాగవుతున్న ఈ పంటకు సాధారణంగా చీడ పీడల బెడద ఎక్కువ, పురుగు మందులను విస్తృతంగా పిచికారీ చేసినప్పటికి వాతావరణ

నేలలు మానవాళి ప్రగతికి అమూల్య వనరులు.. తిరిగి సృష్టించలేని సహజ వనులు

పరిస్థితుల కారణంగా కొత్తరకం చీడపీడలు కనిపిస్తున్నాయి. నల్ల తామర పురుగులు మిరప పూలతో పాటు లేత మిరప కాయలను కూడా ఆశిస్తాయి. ఈ సంవత్సరం ముందుగా మిరప పంట వేసిన పొలాల్లో ఈ పురుగులను రైతులు గుర్తించారు. మరోవైపు తెలంగాణాలో కూడా ఈ పురుగుల ఉధృతి పెరిగిపోయింది. సాధారణంగా మిరపను తామర పురుగులు అన్ని దశలలో (శాఖీయ, పూతా, కాయ) వ్యాపిస్తుంటాయి. వీటి నివారణకు రైతులు స్పైనోసాడ్, డైపెన్ ధియూరాన్, ఫ్రిపోనిల్ పిచికారీ చేసి నివారించడం జరుగుతుంది. అయితే ఈ కొత్తరకం తామర పురుగులు వాటికి భిన్నంగా ముదురు నలుపు రంగులో ఉండి ఎలాంటి వాతావరణంలో అయినా మందులకు లొంగకుండా పూతను ఆశించి నష్టపరుస్తున్నాయి. ఈ తామర పురుగులు ఈ మిరపతో పాటు బంగాళాదుంప, టమాట, వంగ పంటలను కూడా ఆశిస్తుంది.



మిరప పువ్వును ఆశించిన నల్ల తామర పురుగులు



మిరప కాయలను ఆశించిన తల్ల తామర పురుగులు

నల్ల తామర పురుగులు (త్రిప్స్ పార్విస్పైనస్) యొక్క తల్లి మరియు పిల్ల పురుగులు ఆకుల అడుగు భాగాన మరియు కాయ లపై రసాన్ని పీల్చి నష్టాన్ని కలుగ జేస్తాయి.

అయితేమనకు మామూలుగా వచ్చే తామర పురుగులు ఆకులపై అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చి ఆకులు పైకి ముడుచుకొని ఉంటాయి. దీనిని పై ముడత అంటారు. అలాగే నల్లి ఆశించినట్లయితే క్రింది ముడత అంటారు.

నల్ల తామర పురుగులు ఒక్కొక్క పువ్వులో 20-30 లేదా అంతకన్నా ఎక్కువ సంఖ్యలో ఉండి రసాన్ని పీల్చి నాశనం చేస్తున్నాయి. అయితే సాధారణంగా వచ్చే తామర పురుగులు సిరటోత్రిప్స్ డార్సాలిస్ ఎక్కువగా ఆశించి రకం, అయితే ఇప్పుడు వచ్చిన నల్ల తామర పురుగులు పరిమాణం ఒక మిల్లీ కన్నా తక్కువ పరిమాణంలో ఉండి తరువాత నలుపు రంగులో సన్నగా పొడుగుగా ఉంటుంది. సాధారణంగా తల్లి పురుగు 150 నుండి 200 దాకా గుడ్లు పెడుతుంది. థ్రిప్స్ పార్విస్పైనస్ తామర పురుగులు పాపార్థీ నీ పార్థినోసేనిస్ అనే ప్రక్రియ ద్వారా సంతానోత్పత్తి

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

జరుగుతుంది. సాధారనంగా పురుగుల జీవితకాలం 15-23 రోజులు, నల్ల తామర పురుగులు ఒక సంవత్సర కాలంలో అధిక సంఖ్యలో పిల్ల పురుగులను ఉత్పత్తి చేస్తాయి. గుడ్ల నుండి పిల్ల పురుగులు బయటకు వచ్చి ఆకులు, పూలు, మరియు కాయల నుండి రసాన్ని పీలుస్తాయి. ఆకుల పైన మరియు కాయల పైన వెండి వలే మెరిసే చారలను గమనించవచ్చు. పూతను ఆశించడం వల్ల రాలిపోవడం జరుగుతుంటుంది. పూత కాయలుగా మార్పు చెందకుండా నష్టం జరుగుతుంది. రసాన్ని పీల్చడం వల్ల మొక్క ఎదుగుదల ఉండక మొక్కలు గిడసబారిపోతాయి. దానివల్ల దిగుబడులలో చాలా ప్రభావం కనిపిస్తుంది. అంతేకాకుండా కేసరాల నుండి రసాన్ని పీల్చి వడలిపోయేట్లు చేస్తుంది. ఈ పురుగు ఉధృతి బాగా పెరగడానికి కారణం పువ్వు లోపల దాగి వుండటం లేదా ఆకు అడుగు భాగాన ఉండటం వల్ల ఏ మందులు కొట్టినా సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నాయి.

సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం వల్ల కొంతమేరకు నిరూపించవచ్చు. ముందుగా విత్తన శుద్ధి చేసుకోవాలి. ఒక కిలో విత్తనానికి 8 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి విత్తన శుద్ధి చేస్తే, విత్తిన 20-25 రోజుల వరకు రసం పీల్చు పురుగులు బెడద తక్కువగా ఉంటుంది. నాటిన 15-45 వ రోజువరకు ఎకరాకు 10 జి. కిలో ఫ్రిప్రొనిల్ గుళికలు వేయాలి.

ఎకరాకు 1 లీ. వేపనూనె 1500 పి.పి.ఎమ్. మార్కెట్‌లో లభించే మందును పిచికారి చేయాలి. 400 మి.లీ. ఫ్రిపోనిల్ 250 గ్రాడైఫెథమూరాన్ 100 మి.లీ. పెన్ ప్రోపాథిన్, 400 మి.లీ. కోరోపినాఫెర్ లేదా స్పైనిటారామ్ 60 మి.లీ. మార్చి మార్చి పిచికారి చేయాలి. అలాగే నీలం రంగు జిగురు అట్టలను ఎకరాకు 40 చొప్పున అమర్చుకోవాలి. ప్రతి మిరప తోట చుట్టూ రెండు వరుసల బంతి, సజ్జ, మొక్కజొన్న మరియు జొన్న మొక్కలలో ఏదో ఒక మొక్కను కచ్చితంగా రెండు వరుసలు నాటాలి. మిరప నాటేందుకు 20 రోజులు ముందే వీటిని నాటాలి.



మిరప ఆకులపై లల్ల తామర పురుగులు

రైతులు అధిక మోతాదులో నియోనికోటినాయిడ్స్ అయినా థయోమిథాక్సమ్, అసిటామిప్రిడ్, ఇమిడాక్లోరోప్రిడ్ పిచికారీ చేయడం, అలాగే సింథటిక్ పైరిత్రాయిడ్స్ అయిన సైపర్ మెత్రోన్, బయో మందులు వాడటం వల్ల ఉధృతి పెరగడానికి వీలు కల్పిస్తుంది.

రైతులు మిరప మొక్కలు ఏపుగా పెరుగుతాయని అధికంగా యూరియా వేస్తున్నారు. తెగుళ్ళు సోకుతాయి అనే అనుమానంతో విపరీతంగా రసాయన మందులు వాడడం వల్ల తామర పురుగుల బెడద ఎక్కువగా ఉంటాయి. మిరప కోతలు కోసే ముందు కచ్చితంగా నెలరోజుల ముందు నుంచే రసాయిన పురుగు మందులు వాడకం ఆపివేయాలి.



నీలం జిగురు అట్టలపై నల్ల తామర పురుగులు

యు. వేణుగోపాల్, జి.కే.వి.కే. వ్యవసాయ కళాశాల, బెంగుళూరు, కె. నీలిమ, కె.వి.కె. కడప, జి. రాజేశ్వరి, బాగల్కోట్ ఉద్యాన కళాశాల, కర్ణాటక, డా. పి.డి. కమలా జయంతి, ఐఐహెచ్ఆర్, బెంగుళూరు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# నువ్వుల సాగులో మెళకువలు

**వేసవిలో నువ్వుల సాగులో మెళకువలు :** నూనె గింజలల్లో నువ్వులు చాలా ప్రాధాన్యత సంతరించుకున్న పంట నువ్వులతో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండడం వలన ఇది చర్మానికి చాలా మంచిది నువ్వులో సెసమోలిన్ మరియు సెసామిన్ అనే యాంటి ఆక్సిడెంట్‌లు ఉండటం వలన మనకు వ్యాధి నిరోధక శక్తి కలిగిస్తుంది. నువ్వులలో 25% ప్రోటీన్‌లు ఉంటాయి. ఇందులో కాల్షియం 35% ఉంటుంది. కాపర్ 63%, మ్యాంగనీస్ 30% ఫాస్పరస్ మాలిబ్డినం 24% వంటి మన శరీరానికి అవసరం అయ్యే ఎన్నో పోషకాలు ఉన్నాయి. కాబట్టి నువ్వులను చిన్న పిల్లలనుంచి పెద్దవారి వరకు అందరు మన ఆహరంలో భాగంచేసి తీసుకోవడం వలన మనకు మంచి ఆరోగ్యం నువ్వులలో నూనె శాతం 45-55% ఉంటుంది.

నువ్వులు ఎర్లీ ఖరీఫ్ మే 15 - మే 31 వరకు

రబీ (వేసవి) జనవరి 15 - జనవరి 31 వరకు వేసుకోవచ్చు

నువ్వులలో ఉష్ణోగ్రత అనేది చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. నువ్వులలో ఏ సీజన్‌లో పడితే ఆ సీజన్‌లో వేయకూడదు. నువ్వులకు $25^0$ - $37^0$ కన్న ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే ఫలధీకరణ చాలా జరగదు, చెట్టు కాయలు రావు. రాత్రి ఉష్ణోగ్రతలు చాలా తక్కువ ఉన్న ప్రదేశాలలో నువ్వు విత్తనాలు చల్లుకోరాదు.

నువ్వులకు తేలిక మరియు బరువు నేలలు అనుకూలం. నీరు నిల్వ ఉంటే పొలాలు పనికిరావు ఎక్కువ నీటిని నువ్వు పంట తట్టుకోలేదు. ఆమ్ల, క్షార నేలలు పనికిరావు. ఉదజని సూచిక 6.5 - 7.5 వరకు ఉండాలి. గోధుమ రంగు, నలుపు రంగు, తెలుపు రంగు నువ్వులు ఉంటాయి. అయితే తెలుపు రంగు నువ్వులు మన ప్రాంతంలో (ఖరీఫ్‌లో) వేసవిలో రావు. తెలుపు రంగు నువ్వులు జనవరి మాసంలో విత్తుకోవడానికి పనికొస్తాయి. గోధుమ రంగు నలుపు రంగు నువ్వులు మన ప్రాంతానికి ఎక్కువ అనుకూలం మార్కెట్ పరంగా చూస్తే గోధుమ రంగు నువ్వులకు మన ప్రాంతంలో ఎక్కువ గిరాకి.

**నువ్వులలో మనకు అనుకూలమైన రకాలు**

**ఎలమంచిలి - 66 (శారద) రకం :**

దిగుబడి - 600 కిలోలో

నూనె శాతం - 51.5%

పంట కాలం - 80-85 రోజులు

ఆకుమచ్చ, వెర్రికుళ్ళుమ కొంత వరకు తట్టుకుంటుంది. ఖరీఫ్, రబీలో వేయవచ్చు.

ఎలమంచిలి - 11 (శారదా) రకం :

దిగుబడి - 350 కిలోలు

నూనె శాతం - 52.5%



పంట కాలం - 70-75 రోజులు

ఎకరానికి నువ్వులు 2.0 - 2.5 కేజిలు విత్తుకోవాలి. సమపాళ్ళలో గండ్ర ఇసుక కాని, నూకలు కాని కలిపి విత్తనం చల్లుకోవాలి.

ముందుగా విత్తనానికి (ఒక కేజికి) 3 గ్రా కార్బండిజమ్ (లేదా) థైరం (లేదా) కాప్టాన్‌తో కలిపి విత్తనం శుద్ధి చేసుకోవాలి. ఆ తరువాత ఇసుక కలిపి చల్లుకోవాలి.

**పశువులు ఎరువు - 4 టన్నులు :** నత్రజని - 16 కిలోలు, భాస్వరం - 16 కిలోలు, పొటీస్ - 8 కిలోలు అవసరం. ఇందులో నత్రజని 8 కిలోలు (సగ భాగం) తప్ప మిగిలినవన్ని ఆఖరి దుక్కులో వేసుకోవాలి. నత్రజని 8 కిలోలు మాత్రం విత్తిన 30 రోజులకు వేసి నీరు పెట్టాలి.

దుక్కు చాలా మెత్తగా చేసుకోవాలి. నేలను 20-25 సెం.మీ లోతు వరకు దున్నడం మంచిది. దుక్కు 4-5 చాళ్ళు చేసుకుంటే, కలుపు తొందరగా రాదు.

నువ్వు పంట నీటి ఎద్దడిని తట్టుకోగలదు. అధిక దిగుబడి పొందడానికి విత్తనం వేసేటప్పుడు పూత దశ, కాయ దశ, గింజ కట్టే దశలో తడి ఇవ్వాలి. విత్తిన 2-3 రోజుల్లో పెండిమిథాలిన్ (లేదా) అల్లాక్లోర్ 4-5 మి.లీ లీటరు నీటికి కలిపి 200 లీటరు మందు ద్రావణం ఎకరానికి పిచికారి చేయాలి. 20-25 రోజుల్లో అంతర కృషి చేయాలి.

పంట పసుపు రంగుగా మారినప్పుడు కాయలలో గింజలు గోధుమ రంగుగా మారినప్పుడు కోయాలి.

కుప్ప ఎండలో ఆరబెట్టి, గింజలు వేరు చేయాలి. కుప్పలో పురుగులు ఆశించిన, రసాయన మందులు కొట్టకూడదు. వాటికి బదులు వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి చల్లాలి. విత్తనం కొరకు పండించినట్లు అయితే, $40^0$ సెం.మీ మించకుండా ఉన్న ఎండలో ఎండ బెట్టాలి. విత్తనం నిలువ చేయడానికి బూడిద - 25 గ్రా లేక వేపనూనె 25 మి.లీ కిలో విత్తనానికి
కలిపి ఉంచాలి. రసాయనాలు గింజలకు కలుపరాదు.

వ్యవసాయ పరిశోధనా స్థానం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, యలమంచిలి

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



**ఆత్మీయ అభినందన :** వ్యవసాయాభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినందుకు ముఖ్యమంత్రి కార్యాలయం తరఫున వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూనం మాలకొండయ్య గారిని అభినందిస్తున్న





**రైతులతో మమేకం :** ఎఫ్.ఎ.ఓ. ప్రతినిధులు వ్యవసాయ శాఖ కమీషనర్ శ్రీ హెచ్. అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పొలంబడి కార్యక్రమంలో పాల్గొని రైతుల అభిప్రాయాలు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు.





**పంటల మార్పిడిపై ప్రణాళిక :** అనకాపల్లిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ శ్రీ ఎమ్.వి.ఎస్. నాగిరెడ్డి పాల్గొని పంటల మార్పిడి ఆవశ్యకతపై చర్చించారు.

## రైతు భరోసా కేంద్రానికి ఐ.ఎస్.ఓ. గుర్తింపు





ఐ.ఎస్.ఓ. ధ్రువపత్రాన్ని అందుకుంటున్న నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్

గ్రామ స్థాయిలోనే రైతులకు నాణ్యమైన అత్యుత్తమ సత్వర సేవలందిస్తున్న డా. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రానికి ఐ.ఎస్.ఓ. గుర్తింపు లభించింది. నెల్లూరు జిల్లా దగదర్తి మండలం, చెన్నూరు ఆర్.బి.కె. ఈ ఘనత సాధించిన తొలి కేంద్రంగా చరిత్ర కెక్కింది. మరిన్ని కేంద్రాలు ఈ గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తున్నాయి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# సందర్శన - అభినందన





పశ్చిమ గోదావరి జిల్లాలో రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి, రైతు భరోసా కేంద్రాల చీఫ్ కమీషనర్ శ్రీమతి పూనం మాలకొండయ్య. రబీలో ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతును ఆమె అభినందించారు.

# కేంద్ర మంత్రుల కితాబు







నాగపూర్‌లో డిశంబర్‌లో 4 రోజులపాటు జరిగిన అగ్రి విజన్-2021లో రాష్ట్ర ప్రభుత్వ స్టాల్‌ను సందర్శించిన కేంద్ర మంత్రులు శ్రీ నితిన్ గడ్కరి, శ్రీ నరేష్ సింగ్ తోమర్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న సేవలను వ్యవసాయ శాఖ కమీషనర్ శ్రీ హెచ్. అరుణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకుని అభినందించారు.

## సాంకేతికత మరింత చేరువ కావాలి

గుంటూరు జిల్లాలోని లామ్‌లో డిశంబర్‌లో 3 రోజుల పాటు జరిగిన అగ్రిటెక్ - 2021 ప్రదర్శనను వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కురసాల కన్నబాబు ప్రారంభించారు. సాంకేతికత రైతులకు మరింత చేరువ కావాలని ఇందుకు శాస్త్రవేత్తలు అధికారులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి.






"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# నాణ్యమైన అధిక బెల్లం దిగుబడికి సూచనలు



ఆంధ్రప్రదేశ్‌లో పండించే వాణిజ్య పంటలలో చెరకు ఒకటి. మనరాష్ట్రంలో విశాఖపట్నం తర్వాత చిత్తూరు జిల్లాలోనే చెరకు పంటను ఎక్కువగా పండిస్తున్నారు. రైతులు డిసెంబరు మాసం నుంచి బెల్లంతయారుచేయడానికి సమాయత్తమవు తుంటారు. కాబట్టి బెల్లం తయారీలో కొన్ని చిన్నపాటి మెళకువలు పాటించినట్లయితే అధిక బెల్లం దిగుబడిని పొందవచ్చు. పంచదారతో పోలిస్తే బెల్లంలో పోషక విలువలు కూడా ఎక్కువగా ఉంటాయి. చెరకు నరికిన తర్వాత రైతులు తమ పరిధిలోనే స్వయంగా బెల్లం తయారు చేసుకోవ డానికి వీలుండటం వలన (ఫ్యాక్టరీతోకాని, అధిక ధర కల యంత్రాల అవసరం లేదు) ఇది ఒక లాభదాయకమైన వరిశ్రమగా రైతులు దీనిని ఇష్టపడుతున్నారు. నాణ్యమైన బెల్లం తయారు చేయడానికి చెరకు నరికిన తర్వాత నుంచి జాగ్రత్తలు తీసుకోవడం కాకుండా చెరకు భూమిలో నాటినప్పటి నుంచి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే అధిక దిగుబడితో పాటు నాణ్యమైన బెల్లం కూడా తయారు చేసుకోవచ్చు.

మంచి నాణ్యత గల బెల్లం మంచి రవ్వకట్టు, రంగు కలిగి ఎక్కువ కాలం నిల్వ ఉండేలా ఉంటుంది. బెల్లం నాణ్యత అనేది మంచి చెరకు రకం, పండించే భూమి స్వభావం, నాటే సమయం, నీటి వసతులు, ఎరువుల యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం, తోట పడిపోకుండా ఉండటం, పక్వత మొదలైన అంశాలతో పాటు బెల్లం తయారీ విధానం మీద కూడా ముఖ్యంగా ఆధారపడి ఉంటుంది.

## బెల్లం తయారీకి అనువైన చెరకు రకాలు :

బెల్లం నాణ్యత, దిగుబడి ప్రధానంగా మనం వేసే చెరకు రకంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని చెరకు రకాలు అధిక బెల్లం దిగుబడితో పాటు మంచి నాణ్యత కల బెల్లం కూడా ఇస్తాయి. కాబట్టి ముందుగానే బెల్లం తయారీకి అనువైన మంచి రకాన్ని ఎన్నుకొని చెరకు సాగు చేసినట్లయితే నాణ్యమైన అధిక బెల్లం పొందడానికి అవకాశాలు ఎక్కువ. 2003 వి 46, 83 వి 15, 2003 టి 121, 2005 టి 16, 2005 టి 50 అనే రకాలు నాణ్యమైన బెల్లం తయారీకి అనువైనవిగా చెప్పవచ్చు. నాణ్యమైన బెల్లం తయారీకి ఉపయోగించే చెరకు రకాలు ముందుగా అధిక చెరకు దిగుబడిని ఇవ్వాలి. దీనితోపాటు ప్రతి కేజీ చెరకుకు ఎక్కువ రసం (65 శాతం వరకు అనగా ఒక కేజి చెరకు 650 గ్రాముల రసం వరకు) ఇచ్చేవిగా ఉండాలి. అధిక సూక్రోజ్ శాతం కలిగి ఉండి అధిక బెల్లం దిగుబడిని (మంచి రంగు మరియు నాణ్యత కలిగిన బెల్లం) ఇచ్చేవిగా ఉండాలి.

పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు, పచ్చి రొట్ట ఎరువులు, పచ్చి ఆకు ఎరువులు నేల సారాన్ని పెంచుతాయి.

## బెల్లం తయారు చేయడానికి వాడే చెరకు సాగులో పాటించవలసిన మెళకువలు

నీరు నిల్వ ఉండని మురుగు నీరు తేలికగా బయటకు పోయేందుకు వీలుగా ఉండే మెరక భూముల్లో చెరకు పండించాలి. చౌడు భూములు ఉంటే జిప్సం, జీలగ వంటివి వాడి సాధారణ స్థితికి తీసుకురావాలి. మొక్కల సాంద్రత బాగాలేకపోతే గ్యాప్ ఫిల్లింగ్ చేసుకోవాలి. చెరకు పడిపోకుండా సకాలంలో మట్టి ఎగదోయాలి. అవసరానికనుగుణంగా చూసుకుంటూ సరైన సమయంలో నీరు పెట్టాలి. ఎరువులు సరైన మోతాదులో, సరైన కాలంలో, సరైన పద్ధతిలో వేసి తర్వాత పలుచగా నీరు పెట్టాలి. దీనివలన ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి మొక్క గ్రహించుకోవడానికి వీలవుతుంది. పంటకు, పురుగులు, తెగుళ్ళ తాకిడి లేకుండా సస్యరక్షణ చర్యలు సకాలంలో చేపట్టాలి. చెరకు బాగా పక్వానికి వచ్చింది అని నిర్ధారణ చేసుకున్న తర్వాతనే నరకడం ప్రారంభించాలి. చెరకును నరికేటప్పుడు అడుగు భాగం వరకు దుబ్బును నరకాలి. అడుగు భాగంలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అధిక దిగుబడి పొందడానికి వీలవుతుంది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

ఎండిపోయిన, ఎలుకలు కొట్టిన చెరకు, పిలకల మాదిరిగా ఉన్న చెరకును గానుగాడటానికి ఉపయోగించకూడదు. దీనివలన బెల్లం నాణ్యత దెబ్బతింటుంది. చెరకు నరికిన వెంటనే గానుగాడుటకు ఉపయోగించేలా ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఏదైన కారణం వలన వెంటనే రసం తీయలేక పోయినట్లయితే చెరకును మోపులుగా కట్టి నీడలో పెట్టి పైన చెరకు చెత్త (ఎండిన ఆకులు) కప్పి నీటిని చల్లినట్లయితే చెరకు తూకం మరియు రసనాణ్యత ఎక్కువగా తగ్గకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది.

## బెల్లం తయారు చేసే విధానం :

బెల్లం తయారు చేసే విధానంలో ముఖ్యంగా చెరకు నుండి రసాన్ని తీయడం, రసాన్ని శుభ్రపరిచి మరగ బెట్టడం, మంచి పాకంలో దించడం అనే దశలు ఉంటాయి. చెరకు నుంచి వీలైనంతవరకు ఎక్కువగా రసాన్ని సేకరించాలి. రసం తీయుటకు వాడే గానుగలు, బెల్లం తయారీకి వాడే పరికరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి. గానుగాడి తీసిన రసం ఉదజని సూచిక ఎంత ఉందో చూడాలి. ఒకవేళ రసం ఆమ్లస్థితిలో ఉన్నట్లయితే దానికి సున్నం కలిపి ఉదజని సూచిక తటస్థ స్థితికి తీసుకురావలసి ఉంటుంది. సాధారణంగా ప్రతి 120 లీటర్ల చెరకు రసానికి సుమారు 45 గ్రాముల సున్నం కలపాలి. సున్నం తక్కువ మోతాదులో వేసినట్లయితే బెల్లం మెత్తబడుతుంది. కొన్నిసార్లు ముద్ద చేయడానికి కూడారాదు. ఎక్కువ మోతాదులో వేసినట్లయితే బెల్లం నల్లగా రావడమే కాకుండా చాలా గట్టిగా ఉంటుంది. రసం మరిగేటప్పుడు హైడోస్ (సోడియం హైడ్రోజన్ సల్ఫైట్) అనే రసాయనాన్ని కొంతమంది రైతులు కలుపుతుంటారు. దీనివలన మంచి రంగు వచ్చినప్పటికి గంధకం మోతాదు ఎక్కువగా ఉండడం వలన ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుంది. కాబట్టి రైతులు దీనికి బదులుగా వృక్ష సంబంధమైన బెండకాయల గుజ్జు, మొక్కజొన్న గింజలు నానబెట్టి దాని గుజ్జు వంటి వాటిని వాడినట్లయితే ఇవి రసాన్ని శుభ్రపరచడంలోను రంగు బాగా రావడంలోను దోహదపడతాయి. రసాన్ని మరిగించేటప్పుడు బాగా



మరిగిన తర్వాత మలినాలు అన్ని తెట్టులాగా పైన ఉంటాయి. ఈ తెట్టును



ఎప్పటికప్పుడు తీసేయాలి. తర్వాత రసం పొంగడం ప్రారంభమవుతుంది. అలా పొంగుతూ పైకి వచ్చిన ఒక స్థాయి తర్వాత అదే తగ్గి కిందకు వస్తుంది. అలాగే మరగబెడుతూ ఉంటే రసంలోని నీరు అంతా ఆవిరయిపోయి రసం చిక్కబడటం ప్రారంభమవుతుంది. రసం క్రమంగా చిక్కబడుతూ అడుగు నుంచి బుడగలు పైకి వచ్చి పగలటం చూడవచ్చు. ఈ సమయంలో కొంచెం జాగ్రత్తగా గమనిస్తుండాలి. ఇది పాకానికి వచ్చే సమయం కాబట్టి సరైన పాకం పడింది అని నిర్ధారణ చేసుకొన్న వెంటనే పెనం పొయ్యిమీద నుంచి దించి దానిని చెక్క పలకల మీద కాని వివిధ అచ్చులలో కాని పోసుకోవచ్చు. పెనంలో ఉన్న పాకాన్ని కొంచెం తీసుకొని చన్నీరు ఉన్న ఒక గిన్నెలో వేసినపుడు అది ఉండకట్టి చేతికి అంటుకోకుండా ఉంటే పాకం పడింది అనుకోవచ్చు. చెక్క పలకలో పోసిన తరువాత చంద్రవంక బల్లతో బాగా కలిపి తర్వాత కొద్దిసేపు (సుమారు 5 నిమిషాలు) కదప కుండా ఉంచినట్లయితే బెల్లం మంచి రవ్వకట్టు కలిగి ఉంటుంది. రాష్ట్రంలో బెల్లాన్ని ముద్దలుగాను, దీర్ఘచతురస్రాకారపు అచ్చులుగాను, నిలువు అచ్చులోగాని పోసి వివిధ జిల్లాలలో వివిధ ఆకారాల్లో తయారుచేస్తున్నారు.

మన దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఎగుమతులకు ఉద్దేశించిన బెల్లం నాణ్యత బాగుండాలి. నిల్వ చేయడానికి, రవాణాకు అనుకూలంగా ఉండాలి. బెల్లం పొడి రూపంలో చేసినట్లయితే నాణ్యత ప్రమాణాలు బాగుండి తక్కువ తేమ కలిగి ఉండటం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. వాడుకకు సౌకర్యంగా, ఎగుమతికి వీలుగా ఉంటుంది. రైతులు చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి బెల్లం తయారీకి అనువైన చెరకు రకం నాటడంతో పాటు చెరకు సాగులో, బెల్లం తయారీ విధానంలో కొన్ని సూచనలు పాటించి మంచి నాణ్యమైన బెల్లం తయారుచేసి అధిక రాబడులు పొందవచ్చు.

డా।। బి.వజంత, డా।। ఎం.హేమంత్ కుమార్, డా।।కె.ఆర్.తాగూర్
వ్యవసాయ పరిశోధనాస్థానం, పెరుమాళ్ళపల్లె, తిరుపతి

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# సమగ్ర పోషక యాజమాన్యంతో చెరకు పంటలో అధిక దిగుబడి

మన రాష్ట్రంలో విశాఖపట్నం తర్వాత చిత్తూరు జిల్లాలో చెరకు పంటను ముఖ్యమైన వాణిజ్య పంటగా సాగుచేస్తున్నారు. చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో నవంబరు మాసం నుంచి మార్చి మాసం వరకు చెరకు నాటడం జరుగుతుంది. అదేవిదంగా అక్టోబరు మాసం చెరకు నరకడం దానిని చక్కెర కర్మాగారాలకు సరఫరా చేయడం ప్రారంభమైనది కాబట్టి ఈ సమయంలో చెరకు మొదటిసారి నాటే పంటకు మరియు కార్శీ తోటకు వేయవలసిన ఎరువుల గురించి అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. చెరకు ఒక సంవత్సర కాలపు పంట. చెరకు పంటలో మేలైన రకాల ఎంపిక, వివిధ యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలు అనేవి చెరకు, పంచదార బెల్లం దిగుబడులను ప్రభావితం చేస్తాయి. చెరకు సాగులో అవలంబించే వివిధ యాజమాన్య పద్ధతులలో సమగ్ర కలుపు యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు ముఖ్యమైనవి. చెరకు సాగుకు అయ్యే ఖర్చులో దాదాపు 20 శాతం ఎరువుల కొనుగోలుకే ఖర్చు చేస్తున్నారు. చెరకు పంట ఎక్కువ మోతాదులో పోషకాలను తీసుకొంటుంది. కాని చెరకు రైతులు చెరకు నాటేముందు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వేసుకొన్నట్లయితే నేలలో పోషకాల సమతుల్యత పాటిస్తూ ఎరువుల మోతాదు కొంతవరకు తగ్గించుకోవచ్చును. చెరకు పంటకు కావలసిన పోషకాలను తప్పనిసరిగా సేంద్రియ మరియు రసాయన ఎరువుల రూపంలో అందించాలి.



**రసాయన ఎరువులు :** చిత్తూరు మరియు నెల్లూరు జిల్లాల్లో చెరకు పండించే రైతులు మొదటి సారి నాటే పంటకు ఒక ఎకరానికి 90 కిలోల నత్రజని, 45 కిలోల భాస్వరం, 4 కిలోల బోరాక్స్ అనగా 45 కిలోల పొటాషియం, 20 కిలోల జింక్ సల్ఫేట్ అందించే ఎరువులు వేయాల్సి ఉంటుంది. అనగా 196 కిలోల యూరియా, 281 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 75 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 4 కిలోల బోరాక్స్ మరియు 20 కిలోల జింక్ సల్ఫేట్ ఎరువులను వేయాలి. సిఫారసు చేసిన భాస్వరం మరియు పొటాషియం ఎరువులను ఆఖరి దుక్కిలో వేసి బాగా కలియదున్నాలి. నత్రజని ఎరువును మాత్రం రెండు సమభాగాలుగా చేసి ఒక సగ భాగం నాటిన 45 రోజులకు, మిగిలిన సగభాగం నాటిన 90 రోజులకు వేయాల్సి ఉంటుంది. మరుదాము లేదా కార్శీతోటకు ఒక ఎకరానికి 135 కిలోలు నత్రజనిని 45 కిలోల భాస్వరం, 45 కిలోల పొటాషియం అందించే ఎరువులను వేసుకోవాలి. కార్శీ తోటల్లో మొక్కతోట నరికిన తర్వాత మోళ్ళు చెక్కిన వెంటనే సగ భాగం నత్రజని, సిఫారసు చేసిన మొత్తం భాస్వరం పొటాషియంలను మోళ్ళ పక్కనే వేసి మట్టికప్పి వెంటనే పలుచగా నీరు పెట్టాలి. మిగిలిన సగభాగం నత్రజనిని కార్శీ చేసిన 45 రోజులకు పైపాటుగా వేసుకోవాలి. సూక్ష్మపోషకాలైన ఇనుము, జింకు మరియు బోరాన్ కూడా చెరకు పంట దిగుబడిపైన చెప్పుకోదగిన ప్రభావం చూపుతాయి. కాబట్టి పైన సిఫారసు చేసిన 4 కిలోల బోరాక్స్, 20 కిలోల సల్ఫేట్ ఒక ఎకరానికి వేసుకోవాల్సి ఉంటుంది. మొక్క తోటలోకాని లేదా కార్శీతోటలోకాని ఇనుపధాతు లోపం ఎక్కువగా గమనిస్తుంటాము. ఇది కార్శీ చేసిన 30 రోజుల నుంచి 6 నెలల పంటలో కూడా కనిపిస్తుంది. ఆకులలో పత్రహరితం తగ్గిపోయి, లేత ఆకులు పసుపుగా మారి పాలిపోయినట్లుగా కనిపిస్తాయి. లోప తీవ్రత ఇంకా ఎక్కువ అయినచో ఆకు మొత్తం తెల్లగా మారిపోతుంది. దీనిని సవరించటానికి అన్నబేదిని 20 గ్రా॥ మరియు ఒక గ్రాము నిమ్మ ఉప్పు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**సేంద్రియ ఎరువులు :** రసాయన ఎరువులతోపాటు, సేంద్రియ ఎరువులను తగినమోతాదులో వేయడం వలన భూసారం సమతుల్యంగా ఉంటూ తద్వారా పంట దిగుబడి, నాణ్యత పెరగడానికి అవకాశం ఉంటుంది. నేలలో తగినంత సేంద్రియ కర్బనం మరియు సేంద్రియ పదార్థం లేకపోవడం వలన ఉపయోగకర సూక్ష్మజీవుల సంఖ్య తగ్గిపోవడం వలన మొక్కలకు కావలసిన పోషకాల లభ్యత తగినంతగా అందడంలేదు. కాబట్టి సిఫారసు చేసిన మోతాదులో అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులను పొలానికి వేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అన్ని రకాల సేంద్రియ ఎరువులను చెరకు పంటకు వేసుకోవచ్చు. వీటిలో ముఖ్యమైనవి పశువుల ఎరువు, వర్మికంపోస్ట్, ఫిల్టర్‌మడ్డి,

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

చెరకు ఆకుతో చేసిన కంపోస్ట్ ఎరువు, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు, నూనె చెక్కలు మొదలైనవి. చెరకు పంటకు ఒక ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువు లేదా 600 కిలోల చెరకు చెత్త కంపోస్ట్ లేదా 800 కిలోల వానపాముల ఎరువు లేదా 5 టన్నుల ఫిల్టరుమడ్డి లేదా జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులు మరియు జీవన ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో వేసుకోవాలి. చెరకు పండించే రైతులు పొలంలో ఉన్న చెరకు చెత్తను మల్చింగ్ చేసి భూమిలో కలపడం వలన ఈ చెత్త త్వరగా కుళ్ళి భూమి సారవంతం కావడానికి దోహదపడుతుంది. ఈ విధంగా చేసిన తరువాత ఇంకా మిగిలి ఉన్న చెత్తను ట్రాష్ కంపోస్ట్‌గా చేసుకున్నట్లయితే చెరకు చెత్తను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా పర్యావరణాన్ని రక్షించిన వారమవుతాం. ట్రాష్ ష్రెడ్డర్ అనే యంత్ర పరికరంతో పొలంలో ఉన్న ఎండిన చెరకు ఆకునుచిన్న చిన్న ముక్కలుగా చేసి తర్వాత డీకంపోస్ట్ మరియు 'బి' అనే సూక్ష్మజీవుల సముదాయాన్ని ఒక కేజీ ఒక టన్ను చెరకు చెత్తకు చొప్పున వేసి తగినంత తడిని సమకూర్చడం ద్వారా చెరకు చెత్త త్వరగా కుళ్ళి మంచి సేంద్రియ పదార్ధంగా భూమిలో కలిసిపోతుంది. దీని ద్వారా మొక్కకు కావలసిన పోషకాలు కొంత మేరకు అందడంతో పాటు నేల భౌతిక లక్షణాలు మెరుగు పడతాయి. సేంద్రియ పదార్ధం మెండుగా ఉండటం వలన ఉపయోగకర సూక్ష్మజీవుల సంఖ్యపెరిగే నేల ఆరోగ్యం సమతుల్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. వర్మికంపోస్ట్ లేదా వానపాముల ఎరువును కూడా రైతులు తన పరిధిలోనే తయారు చేసుకోవడానికి వీలుంటుంది. ఫిల్టరుమడ్డి అనేది చక్కెర కర్మాగారంలో ఉప ఉత్పత్తిగా వస్తుంది. కాని ఈ ఫిల్టరు మడ్డిని వెంటనే పొలంలో వేసుకోకూడదు 2 – 3 నెలలు బాగా ఆరనిచ్చి (బాగా చీకిన తర్వాత) పొలంలో వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. చెరకు నాటిన తర్వాత మొలక పూర్తిగా రావడానికి 30–35 రోజుల వ్యవధి తీసుకుంటుంది. కాబట్టి చెరకు నాటిన వెంటనే పొలంలో చెరకు బోదెల మధ్య జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట పంటలను వేసి పూత వచ్చే సమయంలో కలియదున్నడం వలన కూడా భూసారం మెరుగు చేసుకోవచ్చు. జంటసాళ్ళ పద్ధతిలో చెరకు వేసే రైతులకు ఇది చాలా ఉపయోగకరం చెరకు పంట నాటేముందు కూడా పొలంలో ఏదో ఒక పచ్చిరొట్ట పైర్లను వేసి బాగా కలియదున్నుకోవచ్చు.

పైన చెప్పిన ఏ సేంద్రియ ఎరువు వేసినప్పటికి జీవన ఎరువులను తప్పనిసరిగా వేసుకోవాలి. జీవన ఎరువులు చౌకగా సులభంగా మార్కెట్లో లభ్యమవుతున్నాయి. చెరకు పంటకు ఒక ఎకరానికి 2 కిలోల అజటోబాక్టర్, 4 కిలోల పాస్ఫరస్ సాల్యుబులైజింగ్ బాక్టీరియా 5 కిలోల వాస్కులర్ ఆర్బుస్కులార్



మైకోరైజా వంటి జీవన ఎరువులను వేయాలి. ఈ జీవన ఎరువులను రెండు రకాలుగా వేసుకోవచ్చు,. చెరకు నాటేముందు విత్తనపు ముచ్చెలకు ఈ జీవన ఎరువులను పట్టించి నాటినట్లయితే మొలక శాతం పెంచుకోవడంతోపాటు పంట ఏపుగా పెరగడానికి దోహదపడుతుంది. సిఫారసు చేసిన మోతాదును బాగా చివికిన 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి పొలంలో వేయడం వలన రసాయన ఎరువుల మోతాదును కొంత మేర తగ్గించుకోవడంతోపాటు వేసిన రసాయన ఎరువుల వినయోగ సామర్ధ్యం పెంపొందించుకోవచ్చు.

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల మోతాదును లెక్కించుకొని వేసుకోవడం వలన పోషకాల లభ్యతను సమతుల్యంగా అందించవచ్చు. చెరకు పండించే రైతులు ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే చెరకు పంటకు వీలైనంత వరకు సూటి ఎరువులను మాత్రమే వేసుకోవాలి. మిశ్రమ సంక్లిష్ట ఎరువులను వేయడం ద్వారా మొక్కకు కావలసిన పోషకాలు తగిన నిష్పత్తిలో / మోతాదులో లభ్యంకావు. దీని వలన కొన్ని పోషకాల కొరత కొన్ని పోషకాల అధిక లభ్యత వలన దిగుబడి తగ్గిపోతుంది. నేల ఆరోగ్యం / భూసారం దెబ్బతింటుంది. కాబట్టి రైతులు సిఫారసు చేసిన పోషకాలను అందించడం కోసం రసాయన ఎరువుల మరియు తమ పరిధిలో ఉండే సేంద్రియ ఎరువులను వీలైనంత ఎక్కువగా వేయడం వలన నేలలో సేంద్రియ పదార్ధం తగినంతగా ఉండి ఉపయోగకర సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతూ తద్వారా పోషకాల లభ్యత సరైన సమయంలో సరైన మోతాదులో లభ్యమవడం వలన పంట పెరుగుదల మెరుగుపడి సుస్థిర దిగుబడులు నాణ్యమైన దిగుబడిని సాధించడమే కాకుండా భూసారాన్ని సమతుల్యంగా ఉంచడానికి దోహదపడుతుంది.

---

డా॥బి. వజంత, శాస్త్రవేత్త (మృత్తికా శాస్త్రం), డా॥యన్.వి.సరళ, సీనియర్ శాస్త్రవేత్త, (సేద్య విభాగం), డా॥ యం. హేమంత్ కుమార్, ప్రధాన శాస్త్రవేత్త అధిపతి వ్యవసాయ పరిశోధనాస్థానం, పెరుమాళ్ళపల్లె

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# జొన్నలో సస్యరక్షణ



జొన్నను మనం ఆహారం గానే కాకుండా పశుగ్రాసం గాను, దాణా రూపంలోనూ ఉపయోగించడం జరుగుతుంది. మన రాష్ట్రంలో జొన్నను ఖరీఫ్ మరియు రబీ కాలాల్లో సుమారు 37 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న సాధారణ పరిస్థితులు జొన్నను వివిధ రకాల పురుగులు, తెగుళ్ళు ఆశించడానికి అనుకూలంగా ఉన్నాయి. వాటి వలన రైతులు ఆశించిన దిగుబడిని పొందలేకపోతున్నారు. కావున, రైతులు సకాలంలో ఈ పురుగులు, తెగుళ్ళ ఉనికిని గుర్తించి ఈ క్రింది నివారణ చర్యలు చేపడితే వాటి వలన కలిగే నష్టాన్ని తగ్గించడంతో పాటు మంచి దిగుబడిని పొందవచ్చును.

**పురుగులు :**

**కత్తెర పురుగు :** మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటూ ఆకులపై నిలువుగా గుండ్రటి రంధ్రాలు చేస్తాయి. పెరిగిన గొంగళిపురుగులు ఆకుల చివర్ల నుండి తింటూ ఆకులను కత్తిరించి వేసినట్లుగా చేస్తాయి. ఇవి ఆకు సుడులను మరియు కాండాన్ని కూడా తుంచివేసి నష్టం చేకూరుస్తాయి. అంతేకాకుండా ఇవి కంకి ఏర్పడే దశలో కంకికి మరియు లేత గింజలకు కూడా నష్టం కలిగిస్తాయి.

**నివారణ :** తొలిదశలో పురుగు వలన కలిగే నష్టాన్ని తగ్గించుకోవడానికి కిలో విత్తనానికి 6 మి.లీ. సయాంట్రానిలిప్రోల్ +థయా మిథాక్సామ్ 19.8 ఎఫ్.ఎస్‌ను కలిపి విత్తనశుద్ధి చేయాలి. ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుంటే పురుగు యొక్క ఉనికిని గమనించవచ్చు. పంట విత్తిన 20-30 రోజుల దశలో 5% వేప గింజల కషాయం లేదా అజాడిరాక్టిన్ 1500 పి.పి.యమ్. 5. మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు ఒక లీటరు నీటికి 0.5 మి.లీ. స్పైనిటోరమ్ 11.7% ఎస్.సి. లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ 18.5% ఎస్.సి.ను కలిపి ఆకు సుడులలో పడేటట్లు సాయత్రం వేళల్లో పిచికారీ చేయాలి. పంట 50 రోజులు దాటిన తరువాత పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 10 కిలోల తవుడును 2 కిలోల బెల్లం మరియు 3 లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టిన తరువాత 100 గ్రా. థయోడి కార్బ్ మందును కలిపి సాయంత్రం సమయంలో మొక్క మొదలు దగ్గర వేసుకోవాలి.

**మొవ్వు తొలిచే ఈగ :** ఈ పురుగు మొక్కను 4-5 వారాల వయసు వచ్చే వరకు ఆశిస్తుంది. పురుగు ఆశించిన మొవ్వు వాడిపోయి చనిపోతుంది. మొవ్వుని లాగినపుడు సులువుగా వచ్చి, కుళ్ళిపోయిన వాసన కలిగి ఉంటుంది. పురుగు ఆశించిన మొక్క నుండి పిలకలు అధికంగా వస్తాయి.

**నివారణ :** మొవ్వు ఈగ బారిన పడిన మొక్కలను తీసివేయాలి. ఆలస్యంగా విత్తుకోవలసి వస్తే విత్తన మోతాదు పెంచుకోవాలి. విత్తేటపుడు ప్రతి మీటరు సాలుకు 2 గ్రా. కార్బోఫ్యూరాన్ 3 జి. గుళికలను వేయాలి. పురుగు నివారణకు మొక్క మొలిచిన 7, 14 మరియు 21 రోజులలో ఒక లీటరు నీటికి 1.5 గ్రా. థయోడికార్బ్ 7.5 డబ్ల్యు.పి. లేదా 1 మి.లీ. సైపర్ మెత్రిన్ 2.5 ఇ.సి. లేదా 2. మి.లీ. లామ్డా సైహాలోత్రిన్ 5 ఇ.సి.ను కలిపి పిచికారి చేయాలి.

పంట మార్పిడి అంతర పంటల సాగుతో నేల సారం పెంచవచ్చు.

**కాండం తొలిచే పురుగు :** ఈ పురుగు పంటను 30 రోజుల తరువాత నుండి పంట కోతకు వచ్చే వరకు ఆశిస్తుంది. ఆకుల మీద గుండ్రటి వరుస రంధ్రాలు ఏర్పడతాయి. మొవ్వు చనిపోయి తెల్లకంకి ఏర్పడుతుంది. కాండాన్ని చీల్చిచూస్తే ఎరుపు రంగు కణజాలం కనిపిస్తుంది. కంకి మొవ్వులో నుండి బయటకు రాదు. దీని నివారణకు విత్తిన 35-40 రోజులలో ఎకరాకు 4 కిలోల చొప్పున కార్బో ఫ్యూరాన్ 3 జి గుళికలను ఆకు సుడుల్లో

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

వేసుకోవాలి.

పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి.ను కలిపి పిచికారి చేయాలి.

**పేనుబంక :** తల్లి మరియు పిల్ల పురుగులు ఆకులు మరియు లేత కాండం నుండి రసాన్ని పీల్చడం వలన ఆకులు పసుపు రంగుకు మారిపోతాయి. మొక్క గిడసబారిపోతుంది. ఇది విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థానికి చీమలు చేరడమే కాకుండా శిలీంధ్రాలు ఆశించి మసితెగులును కలుగజేస్తాయి. దీనివలన కిరణజన్య సంయోగక్రియకు అంతరాయం ఏర్పడి దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. మిథైల్ డెమిటాన్ లేదా డైమిథోయేట్‌ను కలిపి పిచికారి చేసుకోవాలి.

**తెగుళ్ళు :** గింజ బూజు తెగులు : పూత మరియు గింజ గట్టిపడే సమయంలో వర్షాలు పడితే నష్టం అధికంగా ఉంటుంది. గింజల మీద గులాబి లేదా నల్లని బూజు శిలీంధ్రాల వలన ఏర్పడుతుంది. శిలీంధ్రాలు ఆశించిన గింజలు మార్పిడి సమయంలో దెబ్బ తింటాయి. దీని నివారణకు గింజ క్రింది భాగంలో నల్లని చార ఏర్పడినపుడు కంకులను కోయాలి. ఒక లీటరు నీటికి 2 గ్రా. కాప్టాన్ లేదా 0.5 మి.లీ. ప్రోపికొనజోల్‌ను కలిపి గింజ ఏర్పడే దశలో ఒకసారి మరియు గింజ గట్టిపడే దశలో మరోసారి పిచికారి చేయాలి. పంట కోతను ఆలస్యం చేయకూడదు.

**బంకకారు తెగులు :** మొక్కలు పూత దశలో ఆకాశం మేఘావృతమై, చల్లని తేమతో కూడిన వాతావరణం ఈ తెగులు వ్యాప్తికి అనుకూలం. తెగులు సోకిన కంకుల నుండి తెల్లని లేదా గులాబీ రంగుతో కూడిన తియ్యని జిగురు లాంటి ద్రవం కారుతుంది. దీని నివారణకు కిలో విత్తనానికి 3 గ్రా. కాప్టాన్ లేదా థైరామ్‌తో కలిపి విత్తనశుద్ధి చేయాలి. లీటరు నీటికి 2.5 గ్రా మాంకోజెబ్ లేదా 0.5 మి.లీ. ప్రొపికొనజోల్‌ను కలిపి పిచికారి చేయాలి.

**నల్ల కాండము కుళ్ళు తెగులు :** లేత మొక్కలలో నేల దగ్గర ఉన్న కాండం రంగు కోల్పోయి మొక్కలు కృశించి ఎండిపోతాయి. తెగులు ఆశించిన మొక్కలలో తాలు గింజలతో కంకులు త్వరగా పక్వానికి వస్తాయి. కాండం లోపల డొల్లగా మారి విరిగి పడిపోతాయి.

డా. ఎమ్. స్వాతి, శాస్త్రవేత్త, సస్యరక్షణ, డా. కె. తేజేశ్వరరావు, సీనియర్ శాస్త్రవేత్త, సేద్య శాస్త్రం, డా. కె. లక్ష్మణ, సమన్వయకర్త, ఏరువాక కేంద్రం, విజయనగరం

## భూసార పరీక్షలకు కొత్త సాధనం - 90 సెకన్లలోనే ఫలితం

భూసార పరీక్షకు కొత్త పరికరాన్ని అభివృద్ధి చేశారు కాన్పూర్ ఐఐటీ పరిశోధకులు. కేవలం 5 గ్రాముల మట్టి నమూనాలతో, 90 సెకన్లలోనే ఫలితం వచ్చే సాధనాన్ని తయారు చేశారు.

**మొబైల్‌కు అనుసంధానించిన భూసార పరికరం :** అన్నదాతలకు భూసార పరీక్షల ఇబ్బందులను దూరం చేసే అద్భుత సాధనాన్ని భారత శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రోజుల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా.. 90 సెకన్లలోనే ఫలితాన్ని అందించడం దీని ప్రత్యేకత. ఈ పరీక్ష కోసం 5 గ్రాముల మట్టి నమూనాలు సరిపోతాయి. కాన్పూర్ లోని ఐఐటీ శాస్త్రవేత్తలు ఈ ఆవిష్కారం చేశారు. 'నియర్ ఇన్ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ' సాంకేతికతతో ఈ సాధనాన్ని అభివృద్ధి చేశారు. ఇది నేల తీరుతెన్నులను అప్పటికప్పుడు విశ్లేషించి, ఆ సమాచారాన్ని స్మార్ట్ ఫోన్‌పై అందిస్తుంది. ఇందుకోసం 'భూ పరీక్షక్' పేరుతో ఒక మొబైల్ యాప్ రూపొందించారు. దీన్ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి పొందొచ్చు.

**పనిచేసేది ఎలా?** ఇది పోర్టబుల్ భూ పరీక్ష సాధనం. నేలలోని పోషకాలను గుర్తించడానికి ఐదు గ్రాముల పొడి నమూనాలను 5 సెంటీమీటర్ల పొడవైన గొట్టం లాంటి ఆకృతిలో వేయాలి. బ్లూటూత్ లేదా వైరు సాయంతో ఇది తనంతట తానుగా మొబైల్ ఫోన్‌తో సంధానమవుతుంది. ఆ వెంటనే నమూనాలోని పోషకాల విశ్లేషణ మొదలుపెడుతుంది. నత్రజని, ఫాస్పరస్, పొటాషియం, ఆర్గానిక్ కార్బన్, మట్టి, నేలలోని క్యాట్ అయాన్ మార్పిడి సామర్థ్యం వంటి అంశాలను విశ్లేషిస్తుంది. 90 సెకన్లలో ఈ విశ్లేషణ పూర్తవుతుంది. ఈ ఫలితం.. భూసార నివేదిక రూపంలో స్క్రీన్‌పై కనిపిస్తుంది. ప్రత్యేక ఐడీతో భూ పరీక్షక్ క్లౌడ్ సర్వీస్‌పై దీన్ని పొందొచ్చు. నమూనాలోని పోషకాల స్థాయి, సాగు చేస్తున్న పంట రకాన్ని బట్టి ఆ నేలలో ఏ ఎరువులను, ఏ మిశ్రమాల్లో వాడాలన్నది కూడా ఈ సాధనం సూచిస్తుంది.



**చాలా సులువు :** ఈ మొబైల్ యాప్ యూజర్ ఇంటర్‌ఫేస్ ద్వారా చాలా సులువుగా వాడగలిగేలా తీర్చిదిద్దారు. రైతులకు స్థానిక భాషల్లోనూ ఇది సమాచారం ఇస్తుంది. 8వ తరగతి చదివిన వ్యక్తి కూడా దీన్ని సులభంగా ఉపయోగించగలుగుతాడు. మొత్తంమీద ఒక్క సాధనంతో దాదాపు లక్ష నమూనాలను పరీక్షించొచ్చు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# తేనెటీగల పెంపకం - లాభాలు

తేనెటీగల పెపంకంతో తేనెతో పాటు పంటల్లో పరపరాగ సంపర్కం జరిగి, అధిక దిగుబడి వస్తుంది. వీటి పెంపకంలో స్థలం, తేనెటీగల ఎంపిక, యాజమాన్యం ముఖ్యం.

**స్థలం ఎంపిక :** పెంపకం ప్రారంభించే స్థలంలో మకరందం, పుప్పొడి నందించే పుష్ప జాతులు తగినంతగా ఉండాలి. నేల చిత్తడి లేకుండా పొడిగా ఉండాలి. విద్యుత్తు సబ్ స్టేషన్లు, ఇటుక బట్టీలు, రైల్వే ట్రాకులకు దూరంగా తేనె పెట్టెలు పెట్టాలి. దగ్గర్లో స్వచ్ఛమైన పారే నీరు లభ్యమవ్వాలి. వ్యాపార సరళిలో పెంచే తేనె పట్టులు ఒక యూనిట్ నుంచి మరో యూనిట్‌కు కనీసం 2-3 కి.మీ. దూరం ఉండాలి.

**మంచి లక్షణాలున్న తేనెటీగల ఎంపిక :** వీటిలో పుట్టతేనెటీగలు, ఐరోపా తేనెటీగలు, కొండ తేనెటీగలు, చిన్న విసనకర్ర తేనెటీగలనే నాలుగు రకాలున్నాయి. పరిశ్రమ ప్రారంభించే స్థలంలోని పుష్పజాతులు, రైతుల ఆర్థిక స్థోమతను బట్టి మొదటి మూడు రకాల్లో ఒకదాన్ని ఎంచుకోవాలి. ఈ పరిశ్రమలో రాణించాలంటే రెండు జాతుల్లోనూ నాణ్యమైన తేనెటీగలు, ప్రత్యేకించి రాణి ఈగను బట్టి ఉంటుంది. ప్రతి తేనె పట్టులో ఒక రాణి ఈగ, కొన్ని వందల పోతు ఈగలు, కొన్ని వేల కూలీ ఈగలు కలిసి జీవిస్తాయి. ఏడాదికి ఒక్కో పట్టు తేనెపట్టు నుంచి 5-6 కిలోల తేనె వస్తే, ఐరోపా తేనెపట్టు నుంచి 15-20 కిలోల తేనె వస్తుంది. పట్టులను ఒకచోటు నుంచి మరో చోటుకి మార్చితే ఐరోపా తేనెపట్టు నుంచి ఇంకా ఎక్కువ తేనె దిగుబడి పొందవచ్చు.

**తేనె పట్టుల యాజమాన్యం :** స్థానికంగా లభించే ఎక్కువ బరువు గల చెక్కతో తేనె పెట్టెల్ని తగిన ప్రమాణాలతో చేయించాలి. అడుగు బల్లను, పిల్లల గదితో కలిపి మేకులు కొట్టరాదు. ఒక నిర్ణీత ప్రాంతంలో 50-100 దాకా మాత్రమే తేనె పట్టులుండేలా చూడాలి. పుప్పొడి, మకరందం లభించని కరవు కాలంలో 50 శాతం పంచదార పాకాన్ని పొద్దుగుంకిన తర్వాత పట్టులకు అందించాలి. శాస్త్రీయ పద్ధతుల్లో తేనె టీగల పెంపకంలో శిక్షణ, ఇతర వివరాలకు ప్రతి జిల్లాలో ఉన్న కృషి విజ్ఞాన





కేంద్రాలు, ప్రత్యేకంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రం, విజయరాయి, అనుబవజ్ఞులైన తేనెటీగల రైతులను కలిసి సమాచారం పొందవచ్చు.

## వ్యాపార సరళిలో తేనెటీగల పెంపకం

తేనెటీగల పెంపకం ద్వారా కలిగే లాభాలు / ఆదాయం

1. తేనె
2. తేనె పట్టు నుంచి వచ్చే ఉత్పత్తులు - మైనం, ప్రొపోలిన్, రాయలబ్‌జెల్లి విషం
3. కోలినీలు అమ్మటం (ఈగలు + పెట్టె)
4. పరపరాగ సంపర్కం ద్వారా పంటలలో అధిక దిగుబడి పొందటం

**అయిదు అంచెల ఉపయోగాలు :**

పట్టులో - తేనె, మైనం, వాహనం, విషం, ప్రొపోలిన్

ఈగల సంతతి వృద్ధి చేయుట - రాణి ఈగ, కూలీ ఈగలు

చేనేత వృత్తులు - పెట్టెల తయారీ, మైనపు అట్టలు తయారీ, సంబంధిత వస్తువులు తయారీ

ప్రోసెసింగ్ - మైనం, తేనె

సేవలు - పరపరాగ సంపర్కం, చిన్ని పరిశ్రమ వ్యక్తులకు సలహాలు ఇవ్వటం, కోలసాలు మార్చుట మరియు రవాణా.

ఇన్ని ప్రయోజనాలున్న తేనెటీగల పెంపకం పరిశ్రమ ఖచ్చితంగా యువతకు మంచి ఆదాయాన్ని, సంతృప్తిని ఇచ్చే పరిశ్రమ. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న పంటల వైవిధ్యాన్ని, పురుగు మందుల వాడకాన్ని బట్టి తేనె పెట్టెలను వలస (మైగ్రేషన్) చేయాలి. పుష్కలంగా పుప్పొడి, మకరందం ఉన్న తోటల్లో, అటవీ ప్రదేశాల దగ్గరలో పెట్టినపుడు మంచి తేనె దిగుబడి చేయవచ్చు.

ఉదాహరణకు ఒక మోడల్ ప్రాజెక్టు ఖర్చు, ఆదాయ పట్టిక-1లో ఇవ్వబడింది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

## 1) స్థిర ఖర్చు (పరిశ్రమను స్థాపించుటకు అయ్యే ఖర్చు) :

| | ఐరోపా రకం రూ.లు | దేశవాళీ రకం రూ.లు |
|---|---|---|
| ఎ) ఈగలతో కూడిన తేనె పెట్టెలు (8) | 40,000 | 32,000 |
| బి) ఖాళీ తేనెపెట్టెలు (24) | 48,000 | 48,000 |
| సి) తేనె పెట్టెలు పెంపకానికి ఉపయోగించే పనిముట్లు (ముసుగు, హైటూల్, చేతి తొడుగులు, చాకు, మైనపు అట్టలు మరియు తేనె తీసే పరికరం) | 20,000 | 20,000 |
| మొత్తం | 1,08,000 | 1,00,000 |

## 2) ఆదాయం :

| | ఐరోపా రకం (రూ.లు) | దేశవాళీ రకం (రూ.లు) |
|---|---|---|
| **ఎ) మొదటి సంవత్సరం** | | |
| కాలనీలు అమ్మటం వలన | 1,12,000 (32 కాలనీలు @ రూ.3,500/-) | 64,000 (32 కాలనీలు @ రూ.3,500/-) |
| తేనె అమ్మడం వలన | 6,000 (20 కే.జీ. @ రూ.300/- చొప్పున) | 3,000 (5 కే.జీ. @ రూ.600/-) |
| మొత్తం | 1,18,000/- | 67,000/- |
| **బి) రెండవ సంవత్సరం** | | |
| కాలనీలు | 2,24,000/- (64 కాలనీలు) | 1,28,000/- (64 కాలనీలు) |
| తేనె అమ్మడం వలన | 1,44,000/- (480 కేజీలు) | 1,34,400/- (224 కేజీలు) |
| మైనం | 2,000/- | 600/- |
| మొత్తం | 3,70,000/- | 2,63,000/- |
| | ఐరోపా రకం | దేశవాళీ రకం |
| మొత్తం ఆదాయం | 4,88,000/- | 3,30,000/- |
| స్థిర ఖర్చు | 1,08,000/- | 1,00,000/- |
| నికర ఆదాయం (రెండు సంవత్సరాలకు) | 3,80,000/- | 2,30,000/- |

**మరిన్ని వివరములకు క్రింది వారిని / క్రింది లింకులను సంప్రదించవచ్చు**

| Name of the farmer / Institute | Video Link |
|---|---|
| Sri M.A. Basha, Guntur (Apis Mellifera) | https://www.youtube.com/watch?v=W093iky0zYs<br>https://bashahoney.com/order-now/ |
| Sri NagakoteswaRao, Guntur | https://www.youtube.com/watch?v=kYEe0osrPuk |
| Sri M. Naveen Kumar | https//www.youtube.com/watch?v=MUrUYHWdVuo<br>https://www.youtube.com/watch?v=WSywegRphoQ |
| National Bee Board | https://nbb.gov.in/ |
| KVIC | https://www.kvic.gov.in/ |

డా. సిహెచ్. అనిల్ కుమార్, శాస్త్రవేత్త, సస్యరక్షణ, డా. యమ్. గంగాదేవి, శాస్త్రవేత్త, అగ్రానమి, డా. కె.వి. సుబ్రహ్మణ్యం, ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి, కృషి విజ్ఞానకేంద్రం, గుంటూరు

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# రైతుల ఆర్థిక అంతస్థును పెంచే ఐదు అంతస్తుల పంటల నమూనా

రోడ్డు పక్కన బిక్కుబిక్కుమంటూ ఒక స్టవ్వుతో చిన్న టీ బడ్డీ కొట్టు పెట్టుకున్న ఒక సామాన్యుడు అంచెలంచెలుగా ఎదిగి టీ దుకాణం, హోటల్, రెస్టారెంట్ వరకు ఎదిగిన వారు ఎందరో వున్నారు. కానీ మట్టిని నమ్ముకున్న రైతు ఆర్థిక స్థాయి నేల స్థాయి వరకే పరిమితమై పోతుంది. రైతు ఒక పంటనే నమ్ముకొని పురుగులు, తెగుళ్ళు, వాతావరణ హెచ్చుతగ్గులు, ప్రకృతి వైపరీత్యాలు వంటి విపత్తుల బారిన పడి ఆ పంట నష్టపోతే మూడు నెలలకో, ఆరు నెలలకో ఒక్కసారి వచ్చే ఆ ఆదాయం కోల్పోవటం వల్ల ఆత్మస్థైర్యాన్ని కూడా కోల్పోతున్నాడు. కాని రైతు కూడా ఒక టీ కొట్టు సామాన్యుడిలా రోజు, వారం, నెల... ఇలా ప్రతి సమయంలో ఆదాయం పొందగల్గితే ఎలా వుంటుంది? అన్న ఆలోచనకు రూపకల్పనే “అయిదు అంతస్థుల పంటల నమూనా పద్ధతి”. ఈ పద్ధతి చాలావరకు పరిస్థితులను రైతు ఆర్థిక స్థితిగతులను కూడా సమర్థవంతంగా మేళవించి రైతుకు సర్వకాల సర్వావస్థల యందు మేరు పర్వతంలాంటి స్థిత ప్రజ్ఞతతో నిండు కుండలాగా తొణక్కుండా, బెణక్కుండా ఆర్థికంగా తాను ఎవరి నుండి ఏమి ఆశించకుండా, తానే నలుగురికి పెడుతూ “అన్నదాత” అన్న సార్థక నామధేయాన్ని పొందేలా చేస్తుంది ఈ పద్ధతి.

ముందుగా ఈ పద్ధతి వాతావరణ పరిస్థితుల్ని, అసలు అన్ని పంటలకు ఆదిమూలం లాంటి సూర్యరశ్మిని ఎన్ని స్థాయిల్లో ఎంత సమర్థవంతంగా వినియోగించుకుంటుందో తెలిస్తే మనకి చాలా సంభ్రమాశ్చర్యాలు కలుగుతాయి.

మొదటి అంతస్తు పంటలకు కావలసిన సౌరశక్తి : 7000–12000 ఎఫ్.సి.

**గడ్డిజాతి మొక్కలు పీచు వేరు వ్యవస్థతో నేలలో మట్టిరేణువును బంధించి నేలకోతను అరికడతాయి.**

రెండవ అంతస్తు పంటలకు కావలసిన సౌరశక్తి : 5400–7000 ఎఫ్.సి.

మూడవ అంతస్తు పంటలకు కావలసిన సౌరశక్తి : 3700–54000 ఎఫ్.సి.

నాల్గవ అంతస్తు పంటలకు కావలసిన సౌరశక్తి : 2700–3700 ఎఫ్.సి.

ఐదవ అంతస్తు పంటలకు కావలసిన సౌరశక్తి : 2700 ఎఫ్.సి. (క్యాండిల్స్)

ఇలా సౌరశక్తిని ఎన్ని రకాలుగా వినియోగించుకుంటుంది ఈ పద్ధతి రైతుకు అన్ని రకాలుగా ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉపయోగపడుతుంది.

1. మొదటి అంతస్తు : 36 అడుగులకు / 6–7 సంవత్సరాలు – / 1 సంవత్సరం

మామిడి, కొబ్బరి, చింత, నేరేడు, బాదం, జీడిమామిడి, పనస, మారేడు, వేప, సపోటా, తాటి, ఖర్జూర, వెలగ, మర్రి, ఇప్ప, రావి, నల్లతుమ్మ

2. రెండవ అంతస్తు : 18 అడుగులకు / 3–4 సంవత్సరాలు / 6 నెలలు

ఉసిరి, బత్తాయి (చీని), పొట్టి మామిడి, పొట్టి కొబ్బరి, పొట్టి సపోటా, నారింజ, నిమ్మ, కమల, జాజికాయ, మునగ, జామ, మేడి, గ్లైరిసీడియా, వక్క

3. మూడవ అంతస్తు : 9 అడుగులకు / 1–3 సంవత్సరాలు / 3 నెలలు

సీతాఫలం, దానిమ్మ, అరటి, బొప్పాయి, పొట్టి మునగ, కాఫీ, యాలుకలు, కంది, లవంగ, ఆముదం, కరివేపాకు

4. నాల్గవ అంతస్తు : 4.5 అడుగులకు / 3–6 నెలల / 45 రోజులు

అన్ని రకాల దుంప మొక్కలు మరియు కూరగాయలు, ఉల్లి, పసుపు, అల్లం, బంగాళాదుంప, చిలకడదుంప, కంద, కసావ, దామ్లియ, మిరప

5. ఐదవ అంతస్తు : 2.25 అడుగులకు / 1–6 నెలలు

“సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి”

/ 22 రోజులు

అన్ని రకాల ఆకుకూరలు, తీగజాతి మొక్కలు కాకర, దొండ, బీర కీరదోస, దోస, పుచ్చకాయ, గుమ్మడికాయ, సొరకాయ, ఫ్యాషన్ ఫ్రూట్, తమలపాకు నల్ల మిరియాలు, వనిల్లా, ద్రాక్ష, పిప్పలి.

మొదటి అంతస్థులో 36 అడుగుల ఎత్తు వరకూ పెరిగి 6-7 సంవత్సరాల పాటు ఆదాయం ఇచ్చే పంటలు, వేసిన సంవత్సరం నుండి రైతుకు ఆదాయం ఇచ్చే పంటలు, మామిడి, జీడిమామిడి, కొబ్బరి మొదలగునవి.

రెండవ అంతస్థులో 18 అడుగుల ఎత్తు వరకూ పెరిగి, 3-4 సంవత్సరాల పాటు ఆదాయం ఇస్తూ, వేసిన 6 నెలల నుండి రైతుకు ఆదాయం ఇచ్చే పంటలు. నారింజ, ఉసిరి, నిమ్మ, మునగ మొదలగునవి.

మూడవ అంతస్థులో 9 అడుగుల ఎత్తు వరకు పెరిగి, 1-3 సంవత్సరాల పాటు ఆదాయం అధిక ఆదాయం ఇస్తూ, పంట వేసిన 3 నెలల వనుంచి ఆదాయం ఇవ్వటం ప్రారంభించే దానిమ్మ, సీతాఫలం, అరటి మొదలగునవి.

నాల్గవ అంతస్థులో నాలుగున్నర అడుగుల ఎత్తు వరకు పెరిగి, 3-6 నెలల తర్వాత అధిక ఆదాయ వనరుగా మారి పంట వేసిన 45 రోజుల నుంచీ ఆదాయం ఇవ్వడం ప్రారంభించే కూరగాయలు. బంగాళాదుంప, కంద, ఉల్లి, పసుపు, అల్లం మొదలగునవి.

ఐదవ అంతస్థులో రెండుంపావు అడుగుల ఎత్తు వరకు పెరిగి 1-6 నెలల వరకు అధిక ఆదాయం అందించేవి. వేసిన 22 రోజుల నుంచి రైతులకు ఆదాయం ఇవ్వటం ప్రారంభించే అన్నిరకాల ఆకుకూరలు, కాకర, బెండ, బీర మొదలగునవి.

ఈ పద్ధతి వల్ల 22 రోజుల నుంచి 45 రోజుల కొకసారి 3 నెలలకొకసారి, 6 నెలల కొకసారి, సంవత్సరానికొకసారి, ఇలా నిత్య కళ్యాణం, పచ్చతోరణంలా సంవత్సరమంతా రైతుకు ఆదాయం కలుగుతుంది.

## ఐదు అంతస్తుల నమూనా వలన ఉపయోగాలు :

వివిధ అంచెలలో పెరిగే పంటలు సూర్యరశ్మిని వివిధ



ఎత్తులలో సమర్థవంతంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. ప్రతి ఇంచు భూమిని లాభదాయకంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. రైతుకు నిరంతరం (సంవత్సరం పొడుగున) ఆదాయం వస్తుంది. ముఖ్య ఉద్దేశ్యం : జీవ వైవిధ్యం పెరుగుతుంది. పంటలలో వైవిధ్యం పెంచుట. భూగర్భంలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుట. ప్రకృతి వనరుల సంరక్షణ. బూమి క్రమక్షయాన్ని అరికట్టుట. భూమిలో సూక్ష్మ మరియు స్థూల పోషకాలు పెరుగుతాయి. భూమిలో తేమ నిలుపు శక్తి పెంపుదల. నీటి వనరుల యాజమాన్యం మెరుగుపరుచుట. పంటల ఉత్పాదకత పెరుగుదల. ఏ మొక్కకు వేరొక మొక్క ప్రతికూలము కాదు సహజీవనం మాత్రమే. ఏకదళ మరియు ద్విదళ బీజ మొక్కల మధ్య సహజీవన సంబంధం. భూమిలో కర్బన శాతం పెరుగుతుంది. పోషకాలు తిరిగి భూమిలోకి చేరుతాయి. వాతావరణ ప్రతికూలతను తట్టుకుంటుంది.



శ్రీ పక్కి ప్రసాదరావు, వ్యవసాయాధికారి
విజయనగరం

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

రైతు విజయగాథ :

# పందిరి కాకర.... లాభాల జాతర....



సంప్రదాయ పంటలకు స్వస్తి పలికి, తక్కువ ఖర్చు, కాలం కలిసి వచ్చే కూరగాయ పంటల సాగుతో లాభాలు పొందవచ్చని నిరూపిస్తున్నారు ఈ రైతు. గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం తుంగపాడు గ్రామానికి చెందిన ఈదర నాగమణి సాంకేతిక పద్ధతుల సాయంతో కాకర సాగు చేసి లాభాల బాట పట్టారు. ఆమె తన భర్త రామయ్యతో కలిసి ఆత్మ సహకారంతో రాతి పందిరి పద్ధతిలో కాకర సాగు చేసి మంచి ఆదాయం పొందారు. నీరు, ఎరువులను బిందు సేద్య పద్ధతిలో అందజేయడం వల్ల ఖర్చు బాగా కలిసి వచ్చిందన్నారు. అంతేకాకుండా అంతర సేద్యానికి కూడా ఇబ్బంది కలగకుండా ఉంటుంది. ఎరువులు ఫర్టిగేషన్ పద్ధతిలో అందించడం వల్ల మొక్క మొదళ్ల వరకు ఎరువు అంది మొక్క త్వరగా తీసుకోగలుగుతుంది. ప్లాస్టిక్ వలలను అమర్చడం వల్ల కాకర తీగవలను అల్లుకుని కాయలు కాయడానికి, కోయడానికి వీలు ఉంటుంది. పురుగు మందుల పిచికారి తేలిక అవుతుంది. పంట దిగుబడికి కూడా ఎటువంటి ఢోకా ఉండదు.



పేరు : ఈదర నాగమణి

గ్రామం : తుంగపాడు

మండలం : రొంపిచర్ల మం., గుంటూరు జిల్లా.

| దిగుబడి : | పాత పద్ధతి | ఆధునిక పద్ధతి |
|---|---|---|
| ఎకరానికి | 10,500 కిలోలు | 12,000 కిలోలు |
| ఖర్చు | రూ. 1,67,000/- | రూ. 1,51,000/- |
| నికర ఆదాయం | రూ. 95,000/- | రూ. 1,49,000 |

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

రైతు విజయగాథ :

# అపరాల సాగు.... ఆదాయం భలేబాగు....

చిరుధాన్యాలు, అపరాలు సాగు సాధారణ, సంప్రదాయ పంటలకన్న మేలని పెట్టుబడి ఖర్చు తక్కువ, పరిమిత ఎరువులు, లాభాలు బాగుంటాయని పలువురు రైతులు నిరూపిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద వ్యవసాయ శాఖ అపరాల సాగులో అడుగడుగునా రైతులకు అండగా నిలవడం వారికి కలిసొస్తోంది. సబ్సిడీ విత్తన పంపిణీ నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా క్లస్టర్ క్షేత్ర ప్రదర్శనల ద్వారా వివిధ పతకాల ప్రయోజనాలను రైతులకు నేరుగా బదిలీ చేయడం ద్వారా వ్యవసాయ శాఖ నిరంతరం వెన్నంటి నిలుస్తోంది. అలాంటి వారే పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం పట్టెంపాలెం గ్రామానికి చెందిన రైతు కాసగాని పెద్దిరాజు. ఆయన మినుములు సాగుతో మేలైన లాభాలు గడించారు. అదెలాగో చూద్దాం. పెద్దిరాజు తనకున్న 0.8 హెక్టార్ల పొలంలో జాతీయ ఆరోగ్య భద్రతా మిషన్ కింద మినుములు సాగుచేశారు. ముందుగా ఫంగిసైడ్, ఇన్‌సెక్టిసైడ్, రైజోబియంతో విత్తనాలు శుద్ధిచేశారు. చేల గట్ల మీద బంతి మొక్కలు నాటారు. పూతదశలో 13:0:45 ఎరువు చేశారు. పచ్చని జిగురు అట్టలు వేప గింజల కషాయం పిచికారి చేశారు. కంది మొక్కలు పొలం చుట్టూ నాటారు. అంతర పంటల వల్ల ఎల్లో మొజాయిక్ వైరస్, పురుగు తీవ్రత తగ్గింది.

కాటగాని పెద్దిరాజు, పట్టెంపాలెం గ్రా.,
తాడేపల్లి గూడెం మం., పశ్చిమగోదావరి జిల్లా

| | | |
|---|---|---|
| పంట | : | మినుములు |
| దిగుబడి | : | 2,223 కిలోలు హెక్టారుకు |
| ఆదాయం | : | 1,44,495 |
| పెట్టుబడి | : | 55,575 |
| నికరలాభం | : | 88,920 |



"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# పురుగు మందుల పిచికారీలో పాటించాల్సిన జాగ్రత్తలు

వివిధ ఆహారోత్పత్తుల్లో పురుగు మందుల అవశేషాలు మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడయ్యింది. ముఖ్యంగా జంతువుల్లో మనుషుల్లో, ప్రత్యుత్పత్తి పెరుగుదల ఇత్యాది అంశాలపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుందని తేలింది. దీనివల్ల ఎక్కువగా తలనొప్పి, కళ్ళు తిరగడం, వాంతులు, చూపు సరిగా లేకపోవడం, చెమటలు ఎక్కువగా పట్టడం, కడుపులో మంటగా ఉండటం, కళ్ళు, శరీరంపై దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి. పురుగు మందులు కొనేముందు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల కొంత వరకు ఈ మందుల ప్రభావం తీవ్రత ఆరోగ్యంపై కొంతవరకు తగ్గించే అవకాశం ఉంటుంది.



- ✔ లైసెన్సు వుండి రిజిస్టర్ చేసిన డీలర్ దగ్గర కొనాలి.
- ✔ మోతాదు తగినట్లుగా కొనాలి
- ✔ ఆమోదంపొంది, లేబుల్ ఉన్నవే కొనాలి
- ✔ కొనే ముందు రిజిస్టర్ నెంబరు, బ్యాచ్ నెంబరు, తయారీ తేదీ / ఎక్స్‌పైరీ తేదీ గమనించాలి.
- ✔ అసలైన ప్యాకింగ్‌తోనే కీటకనాశన మందులను కొనాలి.

### పురుగు మందుల నిల్వలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

- ✔ గృహానికి దూరంగా ఉంచాలి
- ✔ పిల్లలకి ఏమాత్రం అందుబాటులో లేకుండా నిల్వ ఉంచాలి
- ✔ నిల్వ ఉంచే ప్రదేశానికి అపాయం అనే హెచ్చరిక గుర్తులను తప్పనిసరిగా సూచించాలి.
- ✔ ఖాళీ మందు డబ్బాలను నీరు లేదా ఆహారాన్ని నిల్వ ఉంచే సాధనాలుగా వినియోగించరాదు.

### స్ప్రే ద్రవం తయారీలో పాటించాల్సిన నియమాలు :

- ✔ శుభ్రమయిన నీటిని వినియోగించాలి
- ✔ రక్షక దుస్తులు విధిగా ధరించాలి
- ✔ ముక్కు, కళ్ళు, చేతులకు, పాదాలకు కవచాలతో రక్షణ కల్పించాలి
- ✔ నీటితో మందును కలిపేటప్పుడు కర్రని ఉపయోగించడం ఎంతైనా మంచిది.
- ✔ స్ప్రేయర్ నాజిల్ శుభ్రపరచటానికి నోటితో ఏ మాత్రం ఊదకండి.
- ✔ పిల్లల చేత పిచికారీ చేయించడం మంచిది కాదు
- ✔ చిల్లుపడి పాడైన స్ప్రేయర్స్ / డస్టర్స్‌ను వాడకండి
- ✔ వాడిన డబ్బాలను మట్టిలో ఎప్పటికప్పుడు పూడ్చిపెట్టండి

### పురుగు మందులను వినియోగించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

- ✔ ఆహార పదార్థాలతో పాటు పురుగు మందుల రవాణా చేయరాదు
- ✔ మందు డబ్బాపై వున్న వివరాలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకొన్న తరువాత మాత్రమే పిచికారీ చేయడం మంచిది
- ✔ సిఫారసు చేసిన పరిమాణాన్ని సరిగ్గా కొలిచి తీసుకోండి
- ✔ గాలి వీచే దిశలో మాత్రమే పిచికారీ చేయండి
- ✔ పురుగు మందులు చల్లుతూ పొగ తాగడం, నమలడం వంటివి చేయరాదు
- ✔ తినే ముందు, తాగే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి
- ✔ మందు చల్లడం పూర్తి అయిన తర్వాత వెంటనే స్నానం చేయాలి
- ✔ రక్షక దుస్తులను గోరువెచ్చని నీరు సబ్బు లేదా డిటర్జెంట్ పొడితో ఉతకాలి
- ✔ పురుగు మందులు స్ప్రే చేసిన తర్వాత, రక్షక దుస్తులను మిగతా బట్టలతో కలిపి ఉతకకండి
- ✔ ప్రమాదవశాత్తు విష ప్రభావం కలిగితే ఆ వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి వెంటనే దగ్గర్లో ఉన్న డాక్టర్ వద్దకు తీసుకొని వెళ్ళాలి.

---

డా. ఆర్. ప్రభావతి, టీచింగ్ అసోసియేట్, దుస్తులు, వస్త్రాల విభాగం, సామాజిక విజ్ఞాన కళాశాల, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

## వ్యవసాయ పంటలు :

1. ఎం.శంకరరావు, అప్పలంపేట గ్రా., తెర్లాం మం., విజయ నగరం జిల్లా, ఫోన్: 8179866202.

ప్ర. పెసరపంటలో గూడుపురుగు ఆశించినది.నివారణ తెలపండి?

జ. పెసర పంటలో గూడు పురుగు నివారణకు నోవల్యూరాన్ 1 మి.లీ.లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మీ.లీ. ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

2. పురుషోత్తమ్, పెద్దంబులూరు గ్రా., రుద్రవరం మం., కర్నూల్ జిల్లా, ఫోన్ : 8297352275.

ప్ర : 20 రోజుల అలసంద పంటలో వెడల్పాకు కలుపు ఎక్కువుగా ఉంది. నివారణ తెలుపండి?

జ. అలసంద పంటలో వెడల్పాకు కలుపు నివారణకు ఇమాజితాపైర్ 300 మి.లీ. ను ఎకరానికి సరిపడ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

3. ప్రభాకర్ రెడ్డి, గణిగేర గ్రా., కణేకల్లు మం., అనంతపురం జిల్లా, ఫోన్ : 9441419091.

ప్ర. మొక్కజొన్న పంట వేసి 30 రోజులు అయ్యింది. మొక్కలలో పెరుగుదల సరిగ్గా లేదు. ఏమి చేయాలో చెప్పండి?

జ. మొక్కజొన్నలో జింక్ లోపం సవరణకు జింక్ సల్ఫేట్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. తరువాత పంటలో ఎకరానికి 20 కేజిల జింకు సల్ఫేట్‌ను ఆఖరి దుక్కిలో వేసుకోవాలి.

4. సుబ్బారావు, క్రిష్టిపాడు గ్రా., దొర్నిపాడు మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8106191513.

ప్ర. అధిక వర్షాలుకు శనగ పంటలో ఆకులు వడలి, ఎండిపోతున్నాయి. నివారణ తెలుపగలరు?

జ. శనగ పంటలో మొదల కుళ్ళు తెగులు నివారణకు కార్బండిజమ్ 1 గ్రా. మరియు మాంకోజెబ్ 3 గ్రా.ను లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కల మొదలు భాగము తడిచేటట్లు పిచికారి చేయాలి.

5. సత్తిబాబు, వి.మాడుగుల గ్రా., వి.మాడుగుల మం., విశాఖపట్నం జిల్లా, ఫోన్ : 8309151131.

ప్ర. చెరుకు పంటలో ఆకుల అడుగు భాగంలో తెల్లని పురుగులు గుంపులు గుంపులుగా ఉన్నాయి. నివారణ చర్యలు తెలుప గలరు?

జ. చెరకులో తెల్లపేను (ఊలీ ఎఫిడ్) నివారణకు పురుగు ఆశించిన ఆకులను తీసివేసి తగులబెట్టాలి. 1 లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6 మీ.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. కలిపి అకులు అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి.

6. మస్తాన్ రెడ్డి, పోట్లదుర్తి గ్రా., కమలాపురం మం., కడప జిల్లా, ఫోన్ : 9963989163.

ప్ర. తెల్లజొన్నలో మొవ్వ చనిపోయి తెల్లకంకి ఏర్పడింది. నివారణ తెలపండి?

జ. తెల్లజొన్నలో కాండము తొలుచు పురుగు ఆశించినది. నివారణకు క్లోరాంత్రినిలిప్రోల్ 0.3 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

7. టి. ఓబుళరెడ్డి, గజ్జలకొండ గ్రా., మార్కాపురం మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 9985479355.

ప్ర. మినుము పంటలో ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఉన్నాయి. నివారణకు ఏ మందులు వాడాలి?

జ. మినుములో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి హెక్సకోనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ.ను కలిపి వారం రోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారి చేసుకోవాలి.

8. వి. నిర్గున్ రెడ్డి, ఉత్తరమోపూరు గ్రా., ఆలూరు మం., జిల్లా నెల్లూరు జిల్లా, ఫోన్ : 8008094094.

ప్ర. అధిక వర్షాభావ పరిస్థితిలో వరి నారుమడిలో మాగుడు తెగులు (పొడ తెగులు) ఉంది. నివారణ తెలపండి?

జ. వరి నారుమడిలో మాగుడు తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 మి.లి. లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

9. గోపాల్ నాయక్, వెంకటాంపల్లి గ్రా., వజ్రకరూరు మం., అనంతపురం జిల్లా, ఫోన్ : 8247715449.

ప్ర. **వేరుశనగ పంట వేసి 20 రోజులు అయ్యింది. మంచి దిగుబడి కొరకు ఏమి చేయాలి?**

జ. రబీ వేరుశనగలో రెండవ సారి కలుపు తీసేముందు (40-45 రోజులు) జిప్సం 200 కేజీలు వేసి త్రవ్వితే కాయలు అభివృద్ధి చెంది దిగుబడులు పెరుగుతాయి.

10. వేంకటేశ్వర రెడ్డి, మరెంరెడ్డి పల్లి గ్రా., సీతారామపురం మం., నెల్లూరు జిల్లా, ఫోన్ : 8978261183.

ప్ర. **పొద్దు తిరుగుడులో గొంగళి పురుగులు ఉన్నాయి. నివారణ తెలుపండి?**

జ. ప్రొద్దు తిరుగుడులో గొంగళి పురుగు నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 మి.ల్లీ లేదా అసిఫేట్ 1.5 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలెను.

## ఉద్యాన శాఖ :

1. ఎన్. మల్లిఖార్జున, ధర్మవరం గ్రా., డోన్ మం., కర్నూలు జిల్లా, ఫోన్ 9490904371.

ప్ర. **చామంతి తోటలో మొగ్గలు కుళ్ళి పోతున్నాయి. నివారణా చర్యలు తెలుపగలరు?**

జ. చామంతిలో మొగ్గ కుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

2. పి.నారాయణ స్వామి, రావులచెరువు గ్రా., ధర్మవరం మం., అనంతపురం జిల్లా, ఫోన్ : 9701585961.

ప్ర. **ద్రాక్ష తోటలో మజ్జిగ తెగులు ఆశించినది. నివారణా చర్యలు తెలియజేయగలరు?**

జ. ద్రాక్ష తోటలో మజ్జిగ తెగులు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ 0.5 మి.లి. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

3. కర్లపూడి ప్రకాష్, కొప్పెల్లు గ్రా., తెనాలి మం., గుంటూరు జిల్లా, ఫోన్ : 9949495377.

ప్ర. **గులాబీ పూల మొక్కలపై ఎర్ర నల్లి ఆశించింది. నివారణ చెప్పగలరు?**

జ. గులాబీ మొక్కలపై ఎర్ర నల్లి నివారణకు స్పైరోమేసిఫెన్ 0.4 మి.లి.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

4. మాణిక్య సాయిరాం, గోశానపల్లి గ్రా., డోన్ మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8985013848.

ప్ర. **మామిడి చెట్లకు తేనే మంచు పురుగు ఆశించినది. నివారణ చర్యలు తెలియజేయగలరు?**

జ. మామిడిలో తేనే మంచు పురుగు ఆశించినప్పుడు ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 మి.లి. మరియు హెక్సాకొనజోల్ 200 మి.లి. ప్రతీ 100 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి.

5. బారిక శ్రీరామ, కొచ్చెరువు గ్రా., డోన్ మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8500304820.

ప్ర. **చిక్కుడు పాదుల్లో బూజు తెగులుకు ఏమి పిచికారి చేయాలో తెలుపగలరు?**

జ. చిక్కుడు పాదుల్లో బూజు తెగులు నివారణకు డైమిథోమార్ఫ్ మాంకొజెబ్ 1 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

6. ఎం. దానియేలు, పంచలింగాల గ్రా., కర్నూలు మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 834124290.

ప్ర. **సీతాఫలం చెట్లకు ఆకుల పై నల్ల మచ్చలు ఉన్నాయి. నివారణ తెలపండి?**

జ. సీతాఫలం ఆకుల పై నల్లమచ్చ తెగులు నివారణకు కార్బండిజమ్ 1 గ్రా. ను ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

7. వెంకటరామి రెడ్డి, బుదనంపల్లి గ్రా., ముదిగుబ్బ మం., అనంతపురం జిల్లా, ఫోన్ నెం: 9440212355

ప్ర. **అధిక వర్షాలకు బొప్పాయి పంటలో ఆకులు వడలిపోయి పసుపు బారుతున్నాయి. నివారణ చెప్పగలరు?**

జ. బొప్పాయిలో అధిక వర్షాలకు మొదలు కుళ్ళు తెగులు ఆశించింది. నివారణకు ముందుగా పొలంలో నిలిచిన నీటిని బయటకు తీయాలి. తరువాత మెటలాక్సిల్ 4% మాంకోజెబ్ 64% 3 గ్రా. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి మొక్క మొదలు, వేర్లు పూర్తిగా తడిచేలా మొక్క మొదళ్ళలో పోసుకోవాలి.

8. సి. రామమోహన్‌రావు, కొత్తవలస గ్రా., సాలూరు మం., విజయనగరం జిల్లా, ఫోన్ : 9490583678

ప్ర. **పామ్ ఆయిల్ తోటలో ఆకుల పై మసిలాగ ఉన్నది. నివారణ తెలుపగలరు?**

జ. ఇది సర్పిలాకార తెల్లదోమ ఆశించినపుడు వచ్చే లక్షణాలు. నివారణకు లీటరు గోరువెచ్చని నీటికి 10 గ్రా. చొప్పున గంజి పిండి కలిపి మంగు ఆశించిన భాగాలలో పిచికారి చేయాలి. ఈ తెల్లదోమను మిత్ర పురుగైన సూడోమల్లాడ లేదా ఎన్కార్సియా గ్వడేలోపే అనే బదనికలు అదుపులో ఉంచుతాయి. ఎకరానికి 2000 బదనికలు చొప్పున విడుదల చేసుకోవాలి. ఎటువంటి రసాయన క్రిమిసంహారక మందులను తోటలో పిచికారి చేయరాదు. పురుగు స్థాయి ఎక్కువగా ఉన్నచో, అజాడిరాక్టిన్ 10000 పిపిఎం 1 మి.లి.ను ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154

1. అనగాని భాస్కర్, తుమ్మగూడెం గ్రా., చాట్రాయి మం., కృష్ణా జిల్లా, ఫోన్ : 8555020594

ప్ర. **పామాయిల్ కాండము మీద రంధ్రాలు ఉన్నాయి.నివారణ తెలపండి?**

జ. పామాయిల్ తోటలో ఎర్ర ముక్కు పురుగు ఆశించినది. నివారణకు 10 మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును 10 మి.లీ. నీటితో కలిపి వేరు ద్వారా చెట్టుకు ఎక్కించాలి.





2. ఎమ్. దానియేలు, పంచాలింగాల గ్రా., కర్నూలు మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8341242920

ప్ర. **జామ పంటలో కాయలు కుళ్ళిపోతున్నాయి.నివారణ తెలపండి?**

జ. జామలో పండు ఈగ నివారణకు మిథైల్ యుజినాల్ ఎరలను 6-8 చొప్పున ఒక ఎకరానికి అమర్చి నెలకొక సారి మార్చు కోవలెను.ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటే 1 లీటరు నీటికి 100 గ్రా. బెల్లం లేదా పులిసిన గెంజి మరియు 5 మి.లీ. మలాథియాన్ కలిపి మట్టి పాత్రల్లో పోసి తోటల్లో అమర్చుకోవాలి.



3. శివ ప్రసాద్, అమ్మగారిపల్లి గ్రా., బ్రహ్మంగారి మఠం మం., కడప జిల్లా

ప్ర. **మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ తెలపండి?**

జ. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగుల నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 5 SG 0.4 గ్రా.ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.



4. వెంకటరెడ్డి, చందవరం గ్రా., నాదెండ్ల మం., గుంటూరు జిల్లా, ఫోన్ : 9440664059

ప్ర. **మిరప పూత పై తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది.నివారణ తెలపండి?**

జ. మిరప పూతలో తామర పురుగుల నివారణకు 10000 ppm వేపనూనె 1 మి.లీ. మరియు ఫిప్రోనిల్ 2 మి.లీ.ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి. 4 రోజుల తరువాత డైఫెంథ్యూరాన్ 1.25గ్రా. ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



5. రత్నాలు, దోర్నకల్ కొత్త పట్నం గ్రా., పార్వతి పురం మం., విజయనగరం జిల్లా, ఫోన్ : 8639645121

ప్ర. **జీడిమామిడి పంటలో దోమ ఉంది.నివారణ తెలపండి?**

జ. జీడిమామిడి పంటలో టీ-దోమ ఆశించినది. నివారణకు లీటరు నీటికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపి పిచికారీ చేసుకోవాలి. రెండవ పిచికారి పూత వచ్చిన తరువాత లామ్డాసైహలోత్రిన్ 0.6 మీ.లీ. లేదా క్లోరిపైరోఫోస్ 2 మీ.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

6. ప్రశాంత్, సిద్ధరాంపురం గ్రా., బొమ్మనహాళ్ మం., అనంతపురం జిల్లా, ఫోన్ : 6300327671

ప్ర. జొన్నలో కంకుల నుండి తెల్లని జిగురు వంటి ద్రవం కారుతుంది.నివారణ తెలపండి?

జ. జొన్న లో ఎర్గాట్ (బంక కారు) తెగులు నివారణకు ప్రొపికొనజోల్ 200 మి.లీ./200లీటర్ల నీటికీ లేదా సాఫ్ (కార్బండిజమ్ మాంకోజబ్ 500 గ్రాములు 200 లీటర్ల నీటికి చొప్పున కలుపుకుని వారం వ్యవదిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి.





7. నాగేశ్వరావు, మునగపాక గ్రా., మునగపాక మం., విశాఖపట్నం జిల్లా. ఫోన్ : 6281541659

ప్ర. నిమ్మ పంటలో గొంగళి పురుగులను ఎలా నివారించాలో తెలియజేయగలరు?

జ. నిమ్మ పంటలో పచ్చ గొంగళి పురుగులు ఆశించినవి. నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మీ.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

8. గురవ రెడ్డి, వేమవరం గ్రా., మాచవరం మం., గుంటూరు జిల్లా, ఫోన్ : 8978466742

ప్ర. కంది పూతలో తామర పురుగు ఉంది. నివారణకు ఏమి చేయాలో చెప్పండి?

జ. కంది పూతలో తామర పురుగు నివారణకు వేప నూనె 10000 PPM 1 మి.లీ ఫిప్రోనిల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికీ కలిపి పిచికారీ చేసుకోవాలి.





9. ప్రవీణ్, కొండకెంగువ గ్రా., రామభద్రపురం మం., విజయనగరం జిల్లా, ఫోన్ : 9700666205

ప్ర. రేగు పంటలో కాయలు కుళ్ళిపోతున్నాయి.నివారణ తెలపండి?

జ. రేగు పంటలో పండు ఈగ ఆశించినది. నివారణకు ఒక లీటరు నీటికి మలాధియాన్ 1 మీ.లీ. లేదా 5% వేప కషాయం కలిపి పిచికారి చేసుకోవాలి. ఒక ఎకరానికి మీథైల్ యూజినాల్ ఎరలు 4-5 ఏర్పాటు చేసుకోవాలి.

10. కె. మదనగోపాల్, కొచ్చేరువు గ్రా., డోన్ మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 9505834703

ప్ర. ఉల్లి పంటలో గడ్డలు కుళ్ళిపోతున్నాయి.నివారణ తెలపండి?

జ. ఉల్లిలో గడ్డ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటరు నీటికి కార్బెండిజమ్ 1 గ్రా.ను కలిపి మొదలు వద్ద తడిసేటట్లుగా పిచికారీ చేసుకోవాలి. వారం రోజుల తరువాత మెటలాక్సిల్ 2 గ్రా. ను లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు

1. ఎమ్. శ్రీనివాసులు, ఏనుగుపాలెం గ్రా., వినుకొండ మం., గుంటూరు జిల్లా, ఫోన్ : 9346605849.

**ప్ర. మినుములో బూడిద తెగులు ఆశించింది.నివారణ తెలపండి?**

జ. నివారణకు హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా మైక్లోబ్యుటనీల్ 1 గ్రా.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

2. బొర్రా కొండారెడ్డి, నేరేడుపల్లె గ్రా., పెద్దచెర్లోపల్లె మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 9963307279.

**ప్ర. వరి పంటలో ఆకు ముడుచుకుని లోపల పురుగు ఉంది. ఏం మందులు పిచికారి చేయాలి?**

జ. వరిలో ఆకుచుట్టు పురుగు నివారణకు క్లోరోపైరిఫోస్ 2.5 మి.లీ. లేదా క్లోరాంత్రినిలిప్రోల్ 0.3 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

3. సెల్వన్, నోడిపల్లి గ్రా., పుత్తూర్ మం., చిత్తూరు జిల్లా, ఫోన్: 9493617394.

**ప్ర. వేరుశనగలో మొదలుకుళ్ళు మరియు వేరుపురుగు ఎక్కువవగా ఆశిస్తున్నాయి? వీటి నివారణకు ముందస్తుగా ఏ చర్యలు చేపట్టాలి?**

జ. వేరుశనగ తొలిదశలో తెగుళ్ళు మరియు పురుగుల ఉధృతి తగ్గించుటకు 1 కిలో విత్తనానికి టేబ్యూకొనజోల్ 1 గ్రాము మరియు ఇమిడాక్లోరోప్రిడ్ 2 మి.లీ.ను పట్టించాలి. విత్తేముందు కిలో విత్తనానికి ట్రైకోడెర్మ పొడి 8 గ్రా.తో శుద్ధి చేసుకోవాలి.

4. నూకనాయుడు, వాకాడు గ్రా., దేవరపల్లి మం., విశాఖపట్టణం జిల్లా, ఫోన్ : 9866147150.

**ప్ర. రబీ నువ్వుల పంట విత్తే సమయం మరియు అనువైన రకాలు తెలపండి?**

జ. రబీలో నువ్వుల పంటను డిశంబరు 15 నుండి జనవరి 31 వరుకు విత్తుకోవచ్చు. యలమంచిలి-11,17,66, గౌరి రకాలు రబీలో విత్తుటకు అనుకూలము.

5. శ్రీనివాస రెడ్డి, రామచంద్రపురం గ్రా., దోర్నిపాడు మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8897103906.

**ప్ర. కంది పంటలో పూత పురుగు లేదా గూడు పురుగు నివారణ తెలపండి?**

జ. నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ఎసిఫెట్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

6. సీతయ్య, మంగాపురం గ్రా., మైలవరం మం., కృష్ణా జిల్లా, ఫోన్ : 9618086228.

**ప్ర. మిరప పూతలో పురుగు ఉన్నది. ఆకులు పైకి ముడుచు కుంటున్నాయి. నివారణకు ఏమి పిచికారి చేయాలి?**

జ: మిరప పూతలో తామర పురుగులు నివారణకు 10000 ppm అజాడిరక్టిన్ 1 మి.లీ. మరియు ఫిప్రోనిల్ 2 మి.లీ.ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

7. ప్రసాద్, చిన్నారికట్ల గ్రా., కొనగలమెట్ల మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 8712366708.

**ప్ర. టమాటా పంటలో ఆకులపై మచ్చలు వచ్చి ఎండిపోతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. టమాటాలో ఆకుమాడు తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 మి.లీ. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా.ను ఒక లీటరు నీటికి చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

8. శ్రీనివాస్ రెడ్డి, కాసారబాద గ్రా., చందర్లపాడు మం., కృష్ణా జిల్లా, ఫోన్ : 9640939816.

**ప్ర. పసుపు పంటలో ఆకులపై గోధుమ రంగు మచ్చలు వచ్చాయి. నివారణ తెలపండి?**

జ. పసుపు పంటలో ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా.ను ఒక లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

9. మాణిక్య సాయిరాము, గోసాలపల్లె గ్రా., ధోన్ మం.,, కర్నూలు జిల్లా, ఫోన్ : 8985013848.

**ప్ర. మామిడిలో పూత ఎక్కువగా రాలిపోతున్నది. ఏ మందులు వాడాలి?**

జ. మామిడిలో తేనేమంచు పురుగు ఆశించినది. నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 మి.లీ.ను లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

10. మల్లారెడ్డి, చింతకొమ్మదిన్నె గ్రా., బాలుపల్లె మం., కడప జిల్లా, ఫోన్ : 7799004102.

**ప్ర. చామంతిలో వేరుకుళ్ళు ఆశించినది. నివారణ తెలపండి?**

జ. చామంతిలో వేరుకుళ్ళు నివారణకు మెటలాక్సిల్ 2 గ్రా. లేదా కార్బెండిజమ్ 1 గ్రా.ను లీటరు నీటికి కలిపి వేరు వ్యవస్థ తడిచేలా మొక్క మొదల్లో పోయండి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**




# రైతుల స్పందన

నేను వేసిన మొక్కజొన్న పైరు వయస్సు 20 రోజులు, పైరులో గరిక, పార్థీనియం నివారణకు ఐ.సి.సి.కి ఫోన్ చేయగా వారు టెంబో ట్రైమోన్ 115 మి.లీ. ఎకరానికి పిచికారి చేయమని సలహా ఇచ్చినారు. వారి సలహా బాగా పనిచేసినది. వారికి నా ధన్యవాదములు

డి. శ్రీనివాసరావు
**9676964428**
కాకాని గ్రా.,
నరసరావుపేట మం.,
గుంటూరు జిల్లా

వెంకటేశ్వరరెడ్డి
**9490496132**
రాఘవపురం గ్రా.,
రెడ్డిగూడెం మం.,
కృష్ణా జిల్లా

నా వరి పొలములో మిడత పురుగు తెగులు నివారణకు ఐ.సి.సి., గన్నవరం వారికి ఫోన్ చేయగా వారు ఐసోప్రోథియోలైన్ 300 మి.లీ. ఎకరానికి పిచికారి చేయమని చెప్పినారు. పిచికారి చేసినాను. మంచి ఫలితం కనిపించినది. మంచి సలహా ఇచ్చిన ఐ.సి.సి. వారికి నా కృతజ్ఞతలు.

నేను వేసిన పసుపు పైరులో ఆకుమచ్చ తెగులు ఆశించినది. నివారణకు ఐ.సి.సి. వారికి ఫోన్ చేయగా వారు కార్బెండిజమ్ 1 గ్రా/లీటరు + ప్రోపికొనజోల్ 1 మి.లీ./ నీటికి పిచికారి చేయమని సూచించినారు. ఆకుమచ్చ తగ్గినది. రైతు సమాచార కేంద్రం వారికి నా ధన్యవాదములు.

శ్రీనివాసరెడ్డి
**9640939816**
కాసరబాద గ్రా.,
చందర్లపాడు మం.,
కృష్ణా జిల్లా

దినకర్ చిందరి
**9392830321**
కదిరి మంగళం గ్రా.,
వడమాలపేట మం.,
చిత్తూరు జిల్లా

నేను వేసిన జామ తోటలో పండు ఈగ ఆశించినది. నివారణకు ఐ.సి.సి. వారికి కాల్ చేయగా వారు 1 లీ. నీరు + 100 గ్రా. బెల్లం + 1.5 గ్రా. తయోడికార్బ్ పిచికారి చేయమని సూచించినారు. వారి సలహా మంచి ఫలితం ఇచ్చింది. వారికి నా ధన్యవాదములు

నేను వేసిన కందిపైరులో విల్ట్ తెగులు నివారణకు సమీకృత రైతు సమాచార కేంద్రం వారికి కాల్ చేసి, వారి సలహా మేరకు కాపర్ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారీ చేసాను. విల్ట్ తగ్గినది. సమీకృత రైతు సమాచార కేంద్రం వారికి నా కృతజ్ఞతలు

నాగభూషణం,
**9440230386**
గుల్వాయ్ గ్రా.,
కంబదూర్ మం.,
అనంతపురం జిల్లా

ఎ. రమణ
**9619291854**
మల్లవరం గ్రా.,
గోకవరం మం.,
తూర్పు గోదావరి జిల్లా

నేను వేసిన కర్ర పెండలం తోటలో ఆకుమచ్చ ఆశించినది. నివారణకు ఐ.సి.సి. వారికి ఫోన్ చేయగా మాంకోజెబ్ + కార్బెండిజమ్ / 500 గ్రా/ఎకరా పిచికారి చేయమని సలహా ఇచ్చారు. పిచికారీ చేయగా మంచి ఫలితం కనిపించింది. ఐ.సి.సి. వారికి నా ధన్యవాదములు

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# ఉత్తమ సేవలందిస్తున్న ఆర్‌బికె సిబ్బంది



**తలాడ లక్ష్మన్న**
గరుగుబిల్లి గ్రా., లావేరు మం.,
శ్రీకాకుళం జిల్లా



**ఎల్. రవిచంద్రకుమార్**
ఎస్.జి. పేట, ఎస్.కోట మం.,
విజయనగరం జిల్లా



**వి. బాపునాయుడు**
గౌరీపట్నం గ్రా., బుచ్చయ్యపేట మం.,
విశాఖపట్నం జిల్లా



**పి. గణేష్**
పామర్రు గ్రా., కె. గంగవరం మం.,
తూర్పు గోదావరి జిల్లా



**టి. సాయి దీపిక**
కురేళ్ళ గూడెం గ్రా., భీమడోలు మం.,
పశ్చిమగోదావరి జిల్లా



**కె. వెంకటేష్**
బండిపాలెం గ్రా., జగ్గయ్యపేట మం.,
కృష్ణా జిల్లా



**హేమంత్ వెంకటేష్**
నంబూరు గ్రా., పెదకాకాని మం.,
గుంటూరు జిల్లా



**సయ్యద్ బీబీజాన్**
కొరిశపాడు గ్రా., కొరిశపాడు మం.,
ప్రకాశం జిల్లా



**ఎ. మమత**
మందపల్లి గ్రా., చేజర్ల మం.,
నెల్లూరు జిల్లా



**స్వాతి**
ఎర్రపరెడ్డిగారిపల్లి గ్రా., పులిచెర్ల మం.,
చిత్తూరు జిల్లా



**టి. మమత**
పోదుర్తి గ్రా., కమలాపురం మం.,
కడప జిల్లా



**కె. నవీన్**
కల్లుమడి గ్రా., శింగనమల మం.,
అనంతపురం జిల్లా



**లక్ష్మన్న**
అరికెర గ్రా., ఆలూరు మం.,
కర్నూలు జిల్లా

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

# మద్దతు ధర పొందుటకు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాలు

## ఖరీఫ్ సీజన్ 2021



| | నాణ్యతా ప్రమాణాలు | కేంద్ర ప్రభుత్వం వారు అనుమతించిన గరిష్ఠ శాతం | |
|---|---|---|---|
| | | గ్రేడ్ ఎ | కామన్ |
| 1. | ఎ) వ్యర్ధ పదార్ధాలు, మట్టి, రాళ్ళు, పెళ్ళలు మొ॥ | 1.0 % | 1.0 % |
| | బి) చెత్త, తాలు మొ॥ | 1.0 % | 1.0 % |
| 2. | చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం | 5.0 % | 5.0 % |
| 3. | పరిపక్వము కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు | 3.0 % | 3.0 % |
| 4. | (ఎ గ్రేడు రకం కొనుగోలులో) తక్కువ శ్రేణి ధాన్యపు గింజలు లేక కేళీలు | 6.0 % | --- |
| 5. | తేమ లేక నిమ్ము | 17.0 % | 17.0 % |

* చెడిపోయిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యపు గింజలు 4% మించరాదు

- GOI మార్గదర్శకాలకు కట్టుబడి రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రక్రియ ప్రకారం ధ్యానం కొనుగోలు సిబ్బంది అవసరమైన ఐయిదు నాణ్యత ప్రమాణాల పరీక్షలను (అంటే, వ్యర్ధ పదార్ధాలు, రంగు మారిన, కుంచించుకుపోయిన, తక్కువ శ్రేణి గింజలు లేదా కేళీలు మరియు తేమ పరీక్ష) నిర్వహిస్తారని నిర్ధారించుకోండి.
- రైతు భరోసా కేంద్రంలో ద్వారా నిర్దేశించిన ప్రామాణిక అంశాలు మాత్రమే పరిగణిచబడతాయి. దీని పై రైస్ మిల్లుల అభ్యంత్రం పరిగణలోకి తీసుకోబడవు.
- రైస్ మిల్లు ఎంపికలో రైస్ మిల్లెర్లని సంప్రదించవలసిన అవసరం లేదు, కొనుగోలు కేంద్రం వారే బ్యాంక్ గ్యారంటీ లభ్యత, ధాన్యం రకం, మిల్లు రకం, దూరం మరియు మిల్లు లక్ష్యం వంటి అంశాలు ఆధారంగా మిల్లుని ఎంపిక చేసి రవాణా చేస్తారు.

**టోల్ ఫ్రీ నంబరు : 1902 or 155251** జిల్లా కంట్రోల్ రూం నెంబర్:

**ప్రధాన కార్యాలయ కంట్రోల్ రూం నంబరు : 1800 425 1903**

## కనీస మద్దతు ధరలు (2021-22 సం॥నకు గాను)

మన రాష్ట్రంలో ప్రముఖంగా పండిన కొన్ని పంటల కనీస మద్దతు ధరలు ఈ విధంగా ఉన్నాయి.

| క్ర.సం. | పంట పేరు | కనీస మద్దతు ధర రూ./క్విం. | క్ర.సం. | పంట పేరు | కనీస మద్దతు ధర రూ./క్విం. |
|---|---|---|---|---|---|
| 1. | ధాన్యం 'ఏ' గ్రేడ్ | రూ. 1,960 | 7. | రాగి | రూ. 3,377 |
| 2. | ధాన్యం సాధారణ రకం | రూ. 1,940 | 8. | కందులు | రూ. 7,275 |
| 3. | జొన్న హైబ్రిడ్ | రూ. 2,738 | 9. | పెసర | రూ. 7,275 |
| 4. | జొన్న మధ్య రకం | రూ. 2,758 | 10. | మినుములు | రూ. 6,300 |
| 5. | సజ్జ | రూ. 2,250 | 11. | వేరుశనగ | రూ. 5,550 |
| 6. | మొక్కజొన్న | రూ. 1,870 | 12. | పొద్దు తిరుగుడు | రూ. 6,150 |